జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | సోమవారం 20 జూలై 2026 | సంపుటి : 16 | సంచిక : 290 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం సూర్యోదయం: 5:36 । సూర్యాస్తమయం: 6:31 చంద్రోదయం: 11:01 । చంద్రాస్తమయం: 11:06 తిథి: శుద్ధ షష్ఠి ఉ. 7:05 వరకు, తదుపరి సప్తమి నక్షత్రం: హస్త రా. 11:06 వరకు, తదుపరి చిత్త యోగం: శివం రా. 11:11 వరకు, తదుపరి సిద్ధం కరణం: తైతిల ఉ. 7:05 వరకు, తదుపరి గరజి రా. 7:04 వరకు, తదుపరి వణిజ

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి


సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528

# ఫారాలు తీసుకోకుంటే ఓటు గల్లంతు


## ఓటర్లకు బీఎల్‌వోల ఫోన్లు

## ఫారాలు తీసుకోవడానికి రావాలంటూ ఆదేశాలు

'మీ ఓటుకు మీదే బాధ్యత' 'ఎన్యుమరేషన్ ఫారాలు నింపి బీఎల్‌వోలకు ఇవ్వకుంటే ఓటు తొలగిపోతుంది.' గడువులోపు ఫారాలు నింపండి అంటూ ఎన్నికల కమిషన్ నుంచి మెసేజ్‌లు వస్తున్నాయి. కానీ సర్ ప్రక్రియ గ్రేటర్ హైదరాబాద్‌లో గందరగోళంగా తయారైంది. ఎన్నికల కమిషన్ అధికారులు, బీఎల్‌వోల నిర్లక్ష్యంతో ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పోలిస్తే సిటీలో సర్ ప్రక్రియ అత్యంత వెనకబడింది. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, నింపిన ఫారాల డిజిటలైజేషన్‌లో ఇతర జిల్లాల కంటే మందకొడిగా సాగుతున్నది. ఈ నేపథ్యంలో బీఎల్‌వోలు ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయకపోవడంతో ఓటర్ల నుంచి స్పందన కరువైంది. ఎక్కడికి వెళ్లి ఫారాలు తీసుకోవాలో తెలియక చాలా మంది అయోమయంలో ఉన్నారు. దీంతో ఇప్పటికీ బీఎల్‌వోల వద్ద వందల కొద్ది ఎన్యుమరేషన్ ఫారాలు పోగుపడి ఉన్నాయి. గడువు పొడిగించినా సర్ ప్రక్రియ వేగవంతం కాకపోవడంతో అధికారులు బీఎల్‌వోలపై ఒత్తిడి పెంచుతున్నారు. బీఎల్‌వోల తమ బూత్ పరిధిలోని ఓటర్లకు ఫోన్లు చేసి ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకెళ్లాలని సూచిస్తున్నారు. నిబంధనల ప్రకారం బీఎల్‌వోలు ఇంటికి వచ్చి ఫారాలు పంపిణీ చేయకుండా తమనే వచ్చి తీసుకోమనడమేంటని ఓటర్లు ప్రశ్నిస్తున్నారు. 'మీ ఓటుకు మీరే బాధ్యులు'. ఫారాలు తీసుకోకుంటే మీ ఓటు తొలగిస్తారు.. ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకుని వివరాలు నింపి ఇవ్వాలి. అని ఆదేశిస్తున్నట్లు ఓటర్లు చెప్తున్నారు. సర్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి పట్టించుకోని బీఎల్‌వోలు గడువు ముగుస్తుండటంతో ఒత్తిడి చేయడమేంటన్ని ప్రశ్నిస్తున్నారు. సర్ ప్రక్రియ మరోసారి గడువు పెంచినా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ మాత్రం ఇంకా పూర్తి కాలేదు. గ్రేటర్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఒక్కో బీఎల్‌వో దగ్గర వందల సంఖ్యలో ఫారాలు మూలుగుతున్నాయి. అధికారులు ఒత్తడి పెంచినా.. నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆదేశాలు జారీ చేసినా చలనం లేదు. ఇప్పటికీ నగరంలోని చాలా మంది తమ ఎన్యుమరేషన్ ఫారాలు ఎక్కడ తీసుకోవాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. మరోవైపు బీఎల్‌వోలు పోలింగ్ కేంద్రాలకే పరిమితమవుతుండటంతో ఆయా శాఖల్లో పాలన పడకేసింది.




# తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జీవితాలను దారపోశాం



- కేకే కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా ఉద్యమకారులను సత్వరంగా గుర్తించాలి
- వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారులకు 20శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షుడిగా సుదర్శన్ నియామకం

# కొత్తచెరువు నాలా పూడిక తొలగింపునకు అడ్డంకి




పరిగి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో ఉన్న కొత్తచెరువు నాలాలో పూడిక తొలగింపు పనులను అడ్డుకున్న భవాని థియేటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సాయిరాం కాలనీ వాసులు డిమాండ్ చేశారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. ఆదివారం స్థానిక కౌన్సిలర్ ఎండి ఎజాస్ ఆధ్వర్యంలో కొత్తచెరువు నాలాలో పూడిక తొలగింపు, ముళ్లపొదల తొలగింపు పనులు చేపట్టేందుకు జేసీబీని తీసుకువచ్చారు. అయితే నాలా స్థలం తనదేనని పేర్కొంటూ భవాని థియేటర్ యాజమాన్యం పనులను అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జేసీబీ డ్రైవర్‌తో పాటు కౌన్సిలర్ ఎండి ఎజాస్‌తో కూడా వాగ్వివాదానికి దిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. నాలాలో పూడిక పేరుకుపోవడంతో వర్షాకాలంలో నీరు కాలనీలోకి, ఇళ్లలోకి చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

# వరుణ దేవుడి..కరుణ కోసం ప్రత్యేక పూజలు

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామ సర్పంచ్ డోకురు సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వర్షాల కోసం గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం పెద్ద ఎత్తున మహిళ తల్లులు, గ్రామస్తులతో కలిసి సర్పంచ్ డోకూరు సునీత ప్రభాకర్ రెడ్డి బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు. వానాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా చినుకు రాక నేల చిత్తడిగాక రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేద వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం గ్రామంలో పిల్లలు దేవుల్లతో సమానమని వారి చేత కప్పతల్లి ఆట ఆడించి కప్పలతో గ్రామస్తులు ఊరేగింపు చేసి కప్పలకు పెళ్లిళ్లు చేశారు.



# భవన నిర్మాణ కార్మికులకు జనసేన అండగా ఉంటుంది...ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

## ఏవీబీ పురంలో లేబర్ కార్డు -- ఈ-శ్రమ్ బీమా కార్డు నమోదు కార్యక్రమానికి శ్రీకారం



**కూకట్ పల్లి, జూలై 19 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఏవీబీ పురంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఆధ్వర్యంలోని లేబర్ కార్డు, ఈ-శ్రమ్ బీమా కార్డు నమోదు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యులు, కూకట్‌పల్లి నియోజకవర్గం కంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో భవన నిర్మాణ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఎండనకా, వాననకా కష్టపడి పనిచేస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు సేవలందిస్తున్న కార్మికుల సంక్షేమం ప్రతి ప్రభుత్వానికి ముఖ్య బాధ్యత అని అన్నారు. అలాంటి కార్మికులకు భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. లేబర్ కార్డు, ఈ-శ్రమ్ బీమా కార్డుల ద్వారా కార్మికులు ప్రమాద బీమా, ఆర్థిక భద్రత, సంక్షేమ పథకాల ప్రయోజనాలు, అత్యవసర పరిస్థితుల్లో కుటుంబాలకు ఆర్థిక సహాయం వంటి అనేక లబ్ధులను పొందే అవకాశం ఉందని ఆయన వివరించారు. ప్రతి నిర్మాణ కార్మికుడు తప్పనిసరిగా నమోదు చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే, భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి జనసేన పార్టీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని, కార్మిక కుటుంబాల భవిష్యత్తు భద్రంగా ఉండేలా అన్ని విధాలుగా అండగా నిలుస్తారని తెలిపారు. ఈ నమోదు కార్యక్రమానికి స్థానిక కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై లేబర్ కార్డు, ఈ-శ్రమ్ బీమా కార్డు నమోదు ప్రక్రియలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ, కార్మికుల సందేహాలకు నిర్వాహకులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, రణదీప్, సింహాద్రి, ప్రసాద్, గోవింద్, శివశంకర్, దుర్యోధన, రాజు తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని జనసేన నాయకులు పేర్కొన్నారు.

# ఆంజనేయ నగర్ కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను

కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్




**కూకట్ పల్లి, జూలై 19 (ప్రజా జ్యోతి) :**కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ని ఆంజనేయ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ నివాసితులు ఆదివారం శ్రీ హిమదుర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల నిర్వహించిన బైలాస్ కమిటీ సమావేశంలో కాలనీ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై బండి రమేష్ అందించిన అమూల్యమైన సలహాలు, సూచనలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా తమకు మార్గదర్శకత్వం వహిస్తూ, కాలనీ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ “నేను కేవలం ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా, ఆంజనేయ నగర్ కాలనీ నివాసుడిగా కూడా మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను. కాలనీవాసులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారానికి నా వంతు కృషి చేస్తాను. కాలనీ అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో మీతో కలిసి పనిచేస్తూ, మీకు నిరంతరం తోడుగా నిలుస్తాను” అని హామీ ఇచ్చారు. బండి రమేష్ హామీపై కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణంరాజు, గంట సుబ్బారావు, రామానుజన్ రెడ్డి, ధర్మారావు, ప్రతాప్, హనుమాన్, శ్రీనివాస్, శ్యామ్, చక్రధర్, సుబ్బు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్‌లో అనాథ బాలిక తోకల ముత్తవ్వ విజయం హర్షణీయం

## తెలంగాణ రాష్ట్ర అనాథల హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకటయ్య




**హైదరాబాద్, జూలై 19 (ప్రజా జ్యోతి) :** నీట్ పరీక్షలో అనాథ బాలిక తోకల ముత్తవ్వ ప్రతిభ కనబర్చి విజయం సాధించడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలంగాణ రాష్ట్ర అనాథల సంఘం అధ్యక్షుడు బి.వెంకటయ్య పేర్కొన్నారు. అనాథల విద్యా హక్కుల కోసం తాను దాదాపు 29 సంవత్సరాలుగా నిరంతరం పోరాటం చేస్తున్న ఫలితంగానే నేడు ఇలాంటి విజయాలు కనిపిస్తున్నాయని ఆయన అన్నారు. సరూర్ నగర్ బీసీ గురుకుల కళాశాలలో చదివి నీట్‌లో అనాథ బాలిక విజయం సాధించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని, భవిష్యత్తులో రాష్ట్రంలోని మరెందరో అనాథ విద్యార్థులు ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆదివారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ 2010లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని పలుమార్లు కలిసి, అనాథ పిల్లలకు రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో 3 శాతం రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు వెంకటయ్య తెలిపారు. సుమారు ఆరు నెలలపాటు చేసిన పోరాటం ఫలితంగా జీవో ఎం.ఎస్ నెం.47(31-08-2010) జారీ అయ్యిందని, అప్పటి నుంచి ప్రస్తుతం తెలంగాణలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో అనాథలకు 3 శాతం రిజర్వేషన్ అమలవుతోందని చెప్పారు. అలాగే, అనాథ ధ్రువపత్రాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అనాథలకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో 2017లో నాంపల్లిలోని సీసీఎల్ఏ కార్యాలయం ఎదుట నాలుగు రోజుల పాటు నిరాహార దీక్ష నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం అధికారులు చర్చలు జరిపి జీవో ఆర్టీ నెం.124(15-04-2017) జారీ చేశారని, దాని ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవ కేంద్రాల ద్వారా అనాథ ధ్రువపత్రాలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చాయని వివరించారు. ఆ ధ్రువపత్రంలో ఆదాయం, కులం, నివాసం తదితర వివరాలను ఒకే సర్టిఫికెట్‌లో పొందుపరిచేలా మార్పులు చేయించామని, దీంతో విద్యా ప్రవేశాలు, ఇతర అవసరాల కోసం అనాథలు పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పోయిందని వెంకటయ్య పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను కూడా వదులుకుని ఎంఏ, బీఎడ్ చదివి అనాథల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేశానని తెలిపారు.

# బాసురేగడి రహదారిలో ఏర్పడ్డ గుంతలకు ప్యాచ్‌వర్క్

ఆర్ఎంసిల నిర్వహణకు ధన్యవాదాలు తెలిపిన తాటికాయల కోమలత



**మేడ్చల్, జూలై 19 (ప్రజాజ్యోతి):** గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలోని బాసురాగడి ప్రాంతంలో అయోధ్య నుంచి గండిమైసమ్మ వరకు ఉన్న ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతల కారణంగా తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో స్థానికుల విజ్ఞప్తికి స్పందించి రహదారికి ప్యాచ్‌వర్క్ మరమ్మతులను స్థానికంగా ఉన్న పలు ఆర్ఎంసిల నిర్వాహకులు ఆదివారం చేపట్టారు. ఆర్ఎంసిల ఉద్యోగులు కార్తీక్, జీడీ విజయ్, అలాగే చందులకు బాసురాగడి ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల భద్రత కోసం మరమ్మతులు చేయాలని కూరగా వెంటనే స్పందించి రహదారిని మరమ్మతు చేయించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షురాలు కోమలత పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాసురాగడి ప్రజల తరఫున వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. స్థానికులు రహదారిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి శాశ్వత పరిష్కారం కల్పించాలని సంబంధిత అధికారులను కోరారు.

# బహదూర్ గూడ లోని ప్రతి రైతుకు న్యాయం చేస్తాం

## రైతులకు నష్టపరిహారంగా ఎకరాకు 600 గజాల స్థలం

## భూములు ఇచ్చేందుకు రైతులందరూ ఒప్పుకున్నారు

## ఇదంతా ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న రాద్ధాంతం

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూలై 19 (ప్రజా జ్యోతి)** బహదూర్ గూడ లోని ప్రతి రైతుకు న్యాయం చేస్తాం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్ గూడ సంబంధించిన వ్యవహారంపై ఆదివారం శంషాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ బహదూర్ గూడ గ్రామంలో 600 ఎకరాలకు రైతులకు కొత్త పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వడంతో పాటు మిగిలిన 650 ఎకరాలు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని రైతులకు ఎకరాకు నష్టపరిహారంగా 500 గజాల స్థలాన్ని ప్రభుత్వం ఇచ్చేందుకు అంగీకారం తెలుపగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఇంకో 100 గజాలు కలిపి మొత్తం 600 గజాల స్థలాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. 600 గజాల స్థలాన్ని కూడా హెచ్ఎండిఏ వెంచర్ చేసి అందులోనే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ప్రతిపాదనకు గ్రామంలోని రైతులు అందరూ ఒప్పుకోవడం జరిగిందన్నారు. వాళ్ళు దఫాలుగా కలెక్టర్ వద్ద సమావేశాలు నిర్వహించడం కూడా జరిగిందని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో కూడా మండలంలోని భూములకు సంబంధించిన సమస్యలపై వివరించడం జరిగిందన్నారు. అంతేకాకుండా గత పది సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న కెసిఆర్ తో కూడా బహదూర్ గూడ,కొత్వాల్ గూడ,ఘాన్సీమియ గూడ గ్రామాలకు సంబంధించిన భూ సమస్యల పరిష్కరించాలని అనేకసార్లు విన్నవించడం జరిగిందన్నారు. అప్పుడు మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి కూడా అనేకమార్లు బహదూర్ గూడ భూ సమస్యను పరిష్కరించాలని చెప్పడం జరిగిందన్నారు. అప్పుడు ఎలాంటి న్యాయం జరగలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయ్యాక రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. బుల్లెట్ ట్రైన్ రావడం వల్ల ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందని ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కూడా వస్తాయి అన్నారు. గతంలో ఎన్నోసార్లు మంత్రిగా చేసిన సబితా ఇంద్రారెడ్డి కూడా ఈ భూ సమస్యలను పరిష్కరించ లేదన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. రైతులకు న్యాయం చేయాలని అనుకున్న ప్రతిపక్ష నాయకులందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి వెళ్లి సమస్యను వివరించి రైతుల పక్షాన మాట్లాడాలన్నారు. అంతేకానీ అక్కడ వచ్చిన పోలీసులపై అధికారులపై కారం చల్లడం, కుర్చీలతో కొట్టడం మంచి పద్ధతి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఎవరికీ అన్యాయం జరగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల పక్షాన ప్రజల బాగోగులు చూసే ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కట్కూరి కోటేశ్వర్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఎలుగని ప్రభాకర్ గౌడ్,పిఎసిఎస్ చైర్మెన్‌లు ముద్దం మల్లారెడ్డి, దమనాకర్ గౌడ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, నాయకులు నీరటీ రాజు ముదిరాజ్, మహేందర్ రెడ్డి, సంజయ్ యాదవ్, మహేందర్ ముదిరాజ్, యాదగిరి రెడ్డి, అజయ్, ఆయిల్ కుమార్, చెన్నం అశోక్, చేవెళ్ల ప్రసాద్, ప్రభాకర్, ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్,టిడిపి జంగయ్య, నాగేష్ యాదవ్, రవీందర్ నాయక్, మల్చలం లింగం, దేవేందర్, రవి నాయక్,నీరటీ మహేష్, శ్రీనివాస్, యాదగిరి, ప్రభాకర్ యాదవ్, శేఖర్, ప్రవీణ్ గౌడ్, తాజ్ బాబా, రవి, మెరుగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ ను సన్మానించిన

నడికూడ రఘునాథ్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్



**కొత్తూర్ జులై 19 (ప్రజా జ్యోతి)** హైదరాబాదులోని శుభం కన్వెన్షన్ హాల్లో అఖిల భారత యాదవ మహాసభ సన్నాక సమావేశాన్ని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా ముఖ్య నాయకులకు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ ను నడికూడ రఘునాథ్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మెండే కృష్ణ యాదవ్,కొత్తూరు మున్సిపల్ మాజీ చైర్మన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు మేకల రాఘవేందర్ యాదవ్,జిల్లా యువత ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జీవితాలను దారపోశాం

**కేకే కమిటీ పేరుతో కాలయాపన చేయకుండా ఉద్యమకారులను సత్వరంగా గుర్తించాలి**

**వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారులకు 20శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్**

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షుడిగా సుదర్శన్ నియామకం**



**మేడ్చల్, జూలై 19 (ప్రజాజ్యోతి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారులకు 20శాతం రిజర్వేషన్లు అన్ని రాజకీయ పార్టీలు కల్పించాలని తెలంగాణ ఉద్యమకాల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఇండిపెండెంట్ అభ్యర్థులుగా తెలంగాణ ఉద్యమకారులు ఎన్నికల బరిలో దిగుతారని హెచ్చరించారు. అన్ని రాజకీయ పార్టీల్లో ఉన్న ఉద్యమకారులకు సరైన గుర్తింపు దక్కాలని పేర్కొన్నారు. ఆదివారం ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఓ ఫామ్ హౌస్ లో తెలంగాణ ఉద్యమకారులు సమావేశం అయ్యారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో తమ జీవితాన్ని ధారబోసిన ఉద్యమకారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రాష్ట్ర సాధన తర్వాత అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ఉద్యమకారులను పట్టించుకోకపోవడంతోనే అధికారానికి దూరమయ్యారని పేర్కొన్నారు. ఉద్యమకారులను గుర్తించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నియమించిన కేకే కమిటీ కాలయాపన చేయకుండా,ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను త్వరితగతిన నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో తమ విలువైన జీవితాన్ని దారపోసామని ఉద్వేగ భరితంగా ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జార్ఖండ్,ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లో ఉద్యమకారులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలంగాణలో కూడా అమలు చేయాలని కోరారు. కెసిఆర్ వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుంటున్నామని, అధికారంలోకి వచ్చాక ఉద్యమకారులను విస్మరించడం వల్లనే అధికారానికి దూరమయ్యారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు.

ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా పీట్ల సాయిలు, ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షుడుగా సుదర్శన్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. కార్యక్రమంలో నాయకులు టీయూఎఫ్ జిల్లా అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్ రెడ్డి,నాయకులు సత్తి రెడ్డి,తలారి అశోక్ ముదిరాజ్,జక్కుల కుమార్,రాంచందర్,యాదయ్య,బాలరాజు,బిక్షపతి,చందర్,కుర కుల మహేష్,తలారి ప్రభాకర్,ఎండీ రఫీక్, జి.అశోక్, సాయిబాబు,టీ లక్ష్మణ్,రెడ్డి నాయక్,లింగం గౌడ్, మీట్యా నాయక్,భాస్కర్,శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్‌గా మూడవత్ రాంబల్ నాయక్

**జేఏసీకి ముఖ్య సలహాదారుగా రాజా వరప్రసాద్, సలహాదారుగా అబ్దుల్ రబ్ జామీని ఎంపిక**

**కన్వీనర్లుగా ఎంఎస్ సత్యనారాయణ (బీఆర్ఎస్), దొడ్డి శ్రీనివాస్ (బీఎస్పీ), టంగుటూరి నరసింహారెడ్డి (సీపీఐ), ఈశ్వర్ నాయక్ (సీపీఎం), బిక్షపతి (డీఎస్పీ), మోహన్ సింగ్ (బీజేపీ)**

**కోఆర్డినేటర్లుగా పినపాక ప్రభాకర్ తదితరులు**

**సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటానికి జేఏసీ ఏర్పాటు**

**జీవో 641 రద్దు వరకు ఉద్యమం కొనసాగిస్తామని ఏకగ్రీవ తీర్మానం**




**కొత్తూర్ జులై 19 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని మా కన్వెన్షన్ హాల్‌లో సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, విద్యార్థి, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఐదు గంటలకు పైగా సాగిన సుదీర్ఘ సమావేశంలో సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జేఏసీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జేఏసీకి ముఖ్య సలహాదారుగా రాజా వరప్రసాద్, సలహాదారుగా అబ్దుల్ రబ్ జామీని ఎంపిక చేశారు. కోఆర్డినేటర్లుగా తిరుమలయ్య (పౌర హక్కుల సంఘం), పినపాక ప్రభాకర్‌ను నియమించారు.

జేఏసీ చైర్మన్‌గా మూడవత్ రాంబల్ నాయక్ ఎన్నిక కాగా, కన్వీనర్లుగా ఎంఎస్ సత్యనారాయణ (బీఆర్ఎస్), దొడ్డి శ్రీనివాస్ (బీఎస్పీ), టంగుటూరి నరసింహారెడ్డి (సీపీఐ), ఈశ్వర్ నాయక్ (సీపీఎం), బిక్షపతి (డీఎస్పీ), మోహన్ సింగ్ (బీజేపీ), వడ్డే బాలయ్య, బొజ్జ శ్రీనివాస్ రెడ్డిని ఎన్నుకున్నారు.

కో-చైర్మన్లుగా అర్జునప్ప (టీపీఎఫ్), పెంటనుల్ల నరసింహ మాదిగ (ఎంఆర్పీఎస్), బిచ్యా నాయక్ (ఎల్‌హెచ్‌పీఎస్), వరప్రసాద్ (బీసీ సేన), శ్రీకాంత్ (ఎస్ఎఫ్ఐ), ఆకాష్ (ఏఎస్ఎఫ్ఐ), రవీంద్రనాథ్ (పీఏవీ), రామ్‌చందర్ (పీకేఎం), పీజీ శ్రీనివాస్ (టీయూజేఏసీ), సత్యనారాయణ (పెండింగ్ ప్రాజెక్టుల జేఏసీ), బత్తుల జంగయ్య (వ్యవసాయ కార్మిక సంఘం)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ఈకో పార్క్ పేరుతో సిద్దాపూర్ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు జారీ చేసిన జీవో నెం.641ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 641 రద్దు అయ్యే వరకు జేఏసీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని నిరంతర ఉద్యమాన్ని కొనసాగించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సైనికుడిలా కృషి చేస్తా

**తమపై కుట్రలు చేస్తే సహించేది లేదు**

**ఉప్పల్,జూలై19,(ప్రజాజ్యోతి):** డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ఆదేశాల మేరకు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం

ప్రతి కాంగ్రెస్ నాయకుడు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలి

పార్టీ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం

మేడిపల్లి డివిజన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ (మేడిపల్లి)కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి ఆధ్వర్యంలో 9వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో ముఖ్య అతిథులుగా డీసీసీ ప్రధాన కార్యదర్శి జలెందర్ రెడ్డి పోచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మేడిపల్లి, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరే విధంగా కృషి చేయాలని, పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను పార్టీ అధిష్టానం గుర్తిస్తుందని, పాత, కొత్త తేడా లేకుండా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. తుంగతుర్తి రవి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎత్తిన జెండా దించకుండా నిరంతరం కాంగ్రెస్ పార్టీ కోసం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టిన పలు రకాలుగా అవమానించిన భరించి కాంగ్రెస్ పార్టీని గెలిపించడంలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పోరాడారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వివిధ పార్టీల నుండి అనేకమంది నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో పార్టీకి మరింత బలం చేకూరిందని భావించామని, కానీ కొందరు నాయకులు పార్టీలో ఉంటూ పార్టీ ఆదేశాలను ధిక్కరించడం, కేవలం పదవుల కోసం మాత్రమే పనిచేయడం బాధాకరమని, తన వైపు ఏవైనా లోపాలు ఉంటే నిర్భయంగా తెలపాలని, వాటిని సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నానని, పాత, కొత్త అనే తేడా లేకుండా ప్రతి కాంగ్రెస్ నాయకుడు పార్టీ కోసం, పార్టీ నియమించిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ అంటే ఒక పెద్ద కుటుంబం అని కుటుంబంలో అందరూ కలిసి రావాలని ఆయన కోరారు.

అదేవిధంగా బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి డివిజన్ పరిధిలో పూర్తిస్థాయి కమిటీని త్వరలో



ఏర్పాటు చేస్తామని, పార్టీ కోసం నిబద్ధతతో పని చేసే ప్రతి ఒక్కరి పేరును పార్టీ అధిష్టానానికి అందిస్తామని, పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల తో కమిటీ ఏర్పాటు చేసి మేడిపల్లి డివిజన్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని తుంగతుర్తి రవి అన్నారు. ఈ కార్యక్రమం లో కంటెస్టెడ్ కార్పొరేటర్లు డివిజన్ ఇంచార్జ్‌లు, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఓబీసీ సెల్, మైనార్టీ సెల్, యూత్ కాంగ్రెస్, సేవాదళ్, ఎన్ఎస్‌యూఐ, మహిళా విభాగం నాయకులు, యువకులు, కమిటీ సభ్యులు మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం సందర్శించిన రజితపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,జులై19,( ప్రజాజ్యోతి):** ఉప్పల్ శ్రీ శ్రీ నగర్ కమ్యూనిటీ హాల్ లో ఉచిత మేగా వైద్య శిబిరాని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి సందర్శించారు.ఆదివారం జరిగిన ప్రతిమ సాయి చారిటబుల్ సొసైటీ ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి రజిత పరమేశ్వర్ రెడ్డి,ముఖ్య అతిథిగా విచ్చేశారు. రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే పరమావధిగా, సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకొనిఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించగాశ్రీ శ్రీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిని అభినందించారు అదేవిధంగా ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులచే సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపరీక్షలు, రక్తపోటు, బిపి , కీళ్ల నొప్పులు, థైరాయిడ్ షుగర్ పరీక్షలు,అవసరమైన వారికి ఉచిత సలహాలు, మందులు అందిస్తున్నారని పేర్కొన్నారు,ఈ కార్యక్రమం లో శ్రీ శ్రీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వై. అరుణ కుమార్, ఎల్. శ్రీవాణి,లలితా దేవి,కృష్ణవేణి, సౌజన్య ఉమా అంజమ్మ,ఆది లక్ష్మి,డి. వాణి రామ లక్ష్మి,రత్న కుమారి,ఎ వాణి,అరుణ,సునీత,ఉమా రాణి,మౌనిక.ఎస్.నాగ రాజు భరత్ రాజ్ గౌడ్,వై.సుధాకర్ రావు,గిరి బాబు,అప్పన శ్రీనివాస్,నంద కిషోర్ వైఎస్ఎన్ మూర్తి మల్లికార్జునరావు పి. సత్యనారాయణ,అల్లె కృష్ణ ఎం ఎస్ వి ప్రసాద్,సత్తి రెడ్డి రంగారెడ్డి,గజ్జల వెంకట రెడ్డి పండ్ల కిషన్ గౌడ్ గాలయ్యా ఫిలిప్స్,విద్యాభూషణ్రావు,శ్రీనివాస్,శ్రీనివాస్ రెడ్డి,దుర్గా ప్రసాద్,ఓబుల్ రెడ్డి. సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, హనుమంతు, తోకటరాజు, బాకారం అరుణ్, బజార్ నవీన్, రంగుల శేఖర్,ఇతరులు పాల్గొన్నారు



# సిద్ధాపుర్ డంపింగ్ యార్డ్ 641 జీవోను రద్దు చేయాలి

**మంత్రి జూపల్లికి వినతి పత్రం అందజేసిన**

**జేఏసి ఛైర్మన్ అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి**



**కొత్తూర్ జులై 19 (ప్రజా జ్యోతి)** సిద్ధాపుర్ గ్రామ పరిధిలో ప్రతిపాదిత డంపింగ్ యార్డు ఏర్పాటుకు విడుదలైన జీవో నం 641 ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ జేఏసి ఛైర్మన్ అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,సర్పంచ్ బాసు నాయక్,ఆగిర్ రవి కుమార్ గుప్తా పరిసర గ్రామాల ప్రజలు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు.ఈ డంపింగ్ యార్డు వల్ల స్థానికులకు అనేకమైన ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# మూడ్ ఫోర్ట్ సిక్ విలేజ్‌లో నూతన మహంకాళి దేవాలయ ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథిగా మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు**



**బోయిన్ పల్లి, జూలై 19.(ప్రజా జ్యోతి):** అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి, ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీ కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ ఆకాంక్షించారు.కంటోన్మెంట్ మూడో వార్డు పరిధిలోని మట్ ఫోర్ట్ సిక్ విలేజ్, శ్రీరామ్ నగర్లో నూతనంగా పునర్నిర్మించిన శ్రీ మహంకాళి దేవి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జంపన్న ప్రతాప్, డాక్టర్ సంతోష్ వేలు గురుస్వామితో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పునర్నిర్మాణానికి విశేషంగా సహకరించిన డాక్టర్ సంతోష్ వేలు గురుస్వామిని శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు.అనంతరం జంపన్న ప్రతాప్ మాట్లాడుతూ, ఆలయాలు ప్రజలకు ఆధ్యాత్మిక చైతన్యంతో పాటు మానసిక ప్రశాంతతను అందిస్తాయని పేర్కొన్నారు.ఆలయ పునర్నిర్మాణానికి సహకరించిన దాతలు, భక్తులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యాదగిరి, కృష్ణ, ఎం. రాజు, హనుమంతు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో ఒంటిపై పెట్రోల్ పోసుకొని మహిళ ఆత్మహత్య

**కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు**



**రాజేంద్రనగర్, జులై 19 (ప్రజా జ్యోతి)** అనారోగ్యంతో ఓ మహిళ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేకల బండ తండాలో చోటుచేసుకుంది. శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మేకల బండ తండా గ్రామానికి చెందిన కదావత్ శాంతి( 48) కూలి గత కొంతకాలంగా అనారోగ్యానికి గురికాగా బీపీతో పిచ్చిగా ప్రవర్తించేదని ఈనెల 15న బట్టలు ఉతుకుతూ ఏడుస్తూ ఉండగా సముదాయించి ఇంట్లోకి వెళ్ళమని చెప్పగా ఇంట్లోకి వెళ్లిన కొద్దిసేపటికి పెట్రోల్ వంటిపై పోసుకొని నిప్పంటించుకొని కేకలు వేస్తుండగా అక్కడున్న వాళ్ళు వెంటనే మంటలను ఆర్పి చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ ద్వారా ఉస్మానియా ఆస్పత్రికి తరలించడం జరిగిందని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందిందని డాలర్లు తెలపడం జరిగిందని అన్నారు. అనారోగ్యం కారణంగా ఆత్మహత్య చేసుకున్నదని దీనిలో ఎవరికి ఎలాంటి అనుమానం లేదని కుటుంబ సభ్యులు తెలపడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు..!

**శివుడు శివతాండవం, యువ నేత శివాచారి**



**నందిగామ, జూలై 19 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో నిరుద్యోగ యువతను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ పార్టీ సమర శంఖం పూరించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా యువతను మోసం చేస్తున్న ప్రభుత్వం తీరుపై నిరసనగా టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన యువ సంగ్రామ సదస్సుకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో యువనేత శివాచారి శివుడు శివతాండంగా భారీ సంఖ్యలో వాహనాలను తరలించి విజయవంతం చేసిన యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్తర ఫల్గుణి నక్షత్రం సందర్భంగా అంబికా కాలనీలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలు

**బాలానగర్, జులై 19:(ప్రజా జ్యోతి)** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ అంబికా కాలనీలో గల శ్రీ లక్ష్మీనారాయణ గురుస్వామి వారి పూజా మందిరంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి మాస జన్మనక్షత్రమైన ఉత్తర ఫల్గుణి సందర్భంగా అత్యంత వైభవంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. గత 53 నెలలుగా ఎలాంటి విరామం లేకుండా ప్రతి నెలా ఈ మహత్తర సేవా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి సంప్రదాయబద్ధంగా అష్టాదశ అభిషేకాలు, పడి పూజ, అయ్యప్ప భజనలు, హారతులు, మంత్రోచ్చారణలు అత్యంత భక్తిపూర్వకంగా నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో మారుమోగిన భజనలు, "స్వామియే శరణం అయ్యప్ప" నామస్మరణతో పూజా మందిరం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ కుటుంబ సభ్యుల శ్రేయస్సు, ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖశాంతుల కోసం ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొని సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అభిషేకాలు, పడి పూజ అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో భక్తులందరూ పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. సేవా భావంతో భక్తులు స్వచ్ఛందంగా సహకరిస్తూ కార్యక్రమం విజయవంతం కావడానికి తమ వంతు సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనారాయణ గురుస్వామి మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి అనుగ్రహంతో గత 53 నెలలుగా ఎలాంటి ఆటంకం లేకుండా ప్రతి నెలా ఉత్తర ఫల్గుణి నక్షత్రం సందర్భంగా ఈ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భక్తుల సహకారం, స్వామివారి కృప వల్లే ఈ సేవా కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతోందని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా మరింత మంది భక్తులు ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన



ఆకాంక్షించారు. ఈ ఆధ్యాత్మిక వేడుక భక్తుల్లో భక్తి భావాన్ని మరింత పెంపొందించడంతో పాటు, పరస్పర సేవాభావం, ఐక్యత, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచింది. ప్రతి నెలా నిర్వహిస్తున్న ఈ పూజలు బాలానగర్ పరిసర ప్రాంతాల్లోని అయ్యప్ప భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారి విశేష ఆదరణ పొందుతున్నాయి.

# రెడ్డి ఎన్‌క్లేవ్‌లో రూ.18 లక్షల సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

**అల్వాల్, జూలై 19 ప్రజా జ్యోతి** అల్వాల్ డివిజన్ పరిధిలోని రెడ్డి ఎన్‌క్లేవ్లో చిన్న రాయిని చెరువు అలుగు నుంచి పెట్రోల్ బంక్ వరకు రూ.18 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి పరిశీలించారు. ఈ అభివృద్ధి పనులకు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు నిధులు మంజూరు చేయించారని స్థానిక నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా తోట లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యలను గుర్తించి, దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సెలెక్ట్ టాకీస్ నుంచి అల్వాల్ మెయిన్ రోడ్డుకు వెళ్లే వాహనదారులు అధికంగా ఈ మార్గాన్నే వినియోగిస్తారని,



గతంలో రహదారి దెబ్బతినడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని స్థానికులు పేర్కొన్నారు. ప్రస్తుతం సీసీ రోడ్డు నిర్మాణం పూర్తికావడంతో ప్రయాణం సౌకర్యవంతంగా మారిందని వాహనదారులు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధి పనులు చేపట్టించిన మైనంపల్లి హనుమంతరావుకు, వాటిని పర్యవేక్షించిన తోట లక్ష్మీకాంత్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ నాయకులు నాగేశ్వరరావు, బలవంత్ రెడ్డి, డి. సత్యనారాయణ, అక్రమ్ పాషా, ధీరజ్, డివిజన్ అధ్యక్షుడు జ్యోతి యాదవ్, అలాగే ప్రీతి, విజయ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బహదూర్ గూడ లో ప్రభుత్వం రైతుల భూములు లాక్కోవడం చాలా దారుణం

- ప్రభుత్వం తప్పుడు రిపోర్టులు చూపించి రైతులను భయపెడుతుంది
- పోలీసులతో బెదిరింపులకు గురిచేసి భయ పెట్టడం మానుకోవాలి
- పేద రైతుల భూములు లాక్కోకుండా బేషరతుగా రైతులకు అప్పజెప్పాలి
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు దమ్ముంటే సుల్తాన్ పల్లి, నాదల్ గుల్ లో ఉన్న ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవాలి
- రైతులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది, ఎవరు అధైర్య పడొద్దు
- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- బహదూర్ గూడలో రైతులను పరామర్శించిన, భరోసా ఇచ్చిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్, జూలై 19 (ప్రజా జ్యోతి)** బహదూర్ గూడ లో ప్రభుత్వం రైతుల భూములు లాక్కోవడం చాలా దారుణం అని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్ గూడ గ్రామంలో శనివారం హైడ్రా బృందం పెద్ద ఎత్తున వందలాది మంది పోలీసులతో రైతులకు సంబంధించిన 650 ఎకరాల భూమిని బలవంతంగా స్వాధీనం చేసుకోవడా నిరసిస్తూ రైతులకు మద్దతుగా శంషాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోలన్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి టిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి బహదూర్గుడ గ్రామంలో రైతులను పరామర్శించి, రైతులకు భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత 70 ఏళ్లుగా తాము వ్యవసాయం చేసుకొని జీవిస్తున్న భూములను పోలీసుల తో బెదిరింపుల గురిచేసి భూములను స్వాధీనం చేసుకుని కంచవేశారని సబితా రెడ్డితో ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములకు వెళ్లనివ్వకుండా పోలీసులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పారు. తమ భూములను తమకు ఇప్పించాలని సబితా రెడ్డితో మొరపెట్టుకున్నారు.

ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎక్కడ చూసినా రైతుల భూములను లాక్కోవడం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. బహదూర్ గూడ గ్రామంలో రైతుల భూములను అక్రమంగా లాక్కోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా 2 వేల మంది పోలీసులతో దౌర్జన్యంగా భూములు లాక్కోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. పేద రైతుల భూములు లాక్కోవడం ప్రభుత్వం మానుకోవాలన్నారు. మీకు ఇష్టం ఉన్నట్లు పేద రైతుల భూములు లాక్కోవాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వంతోపాటు హైడ్రా కమీషనర్ రంగనాథ్ కూడా కబ్జాదారులే అన్నారు. బలవంతంగా రైతుల భూములను లాక్కొని వారిని కబ్జాదారులుగా చూపించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇది క్షమించరాని నేరం అన్నారు. ఇప్పటికైనా హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈ భూమిలో అన్ని పేద రైతుల భూమిని ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి ఏది చెప్తే



అది చేసే పేదల పొట్ట కొట్టదన్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు దమ్ముంటే ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవాలంటే మొదట నాదర్ గుల్ ఉన్న భూములను,సుల్తాన్ పల్లిలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి ఇక్కడ ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదు పేద రైతులను ఇబ్బంది పెట్టడం మానుకొని ఇప్పటికైనా ప్రభుత్వం దీన్ని విరమించుకొని పేద రైతుల భూములు వారికి అప్పగించాలన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎప్పుడు మాట్లాడిన రైతులకు న్యాయం చేస్తానని చెప్పుకునే మీరు ఇప్పుడు అధికార పార్టీలోనే ఉన్నారు కదా ఇప్పుడు రైతుల పక్షాన ఉండి న్యాయం చేయాలన్నారు. రైతులు ఎవరు అధైర్య పడుద్దని బిఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందన్నారు. రెండేళ్ల పాటు భూములు కాపాడుకోవాలని రెండేళ్ల తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ అయిన వెంటనే మీకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి, నాయకులు చెక్కల ఎల్లయ్య, మోహన్ రావు,కొనమొల శ్రీనివాస్, మురళీధర్ రెడ్డి,మంచర్ల శ్రీనివాస్, రాజేందర్, హన్మంతు, రాహుల్, చెక్కల చంద్రశేఖర్, పవిత్ర సాగర్, మల్లేష్ ముదిరాజ్, పరమేశ్వరి,యాదగిరి, బహదూర్ గూడ రైతులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

**తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య**

**మొయినాబాద్‌లో కాంగ్రెస్ వికలాంగుల విభాగం సభ్యత్వ నమోదు ప్రారంభం**

**మొయినాబాద్:జూలై 19 ( ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు రెవెన్యూలో ఉన్న ఓం శాంతి నిలయంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.నరసింహ చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, టీపీసీసీ నాయకుడు షాబాద్ దర్శన్ ముఖ్యఅతిథులుగా హాజరై సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ.. వికలాంగుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పటి నుంచో ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. వికలాంగుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వికలాంగుల సమస్యలు పట్టించుకోలేదని, వికలాంగుల కార్పొరేషన్ పనితీరు కూడా కనిపించలేదని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వికలాంగులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ




సభ్యత్వం నమోదు చేసుకొని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడి జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షుడు ఏం.సురేష్, ఈ. జ్ఞానేశ్వర్ గౌడ్, పరమేష్, శేఖర్ రెడ్డి, కె.విజయ్ కుమార్, ఈ.సునీత, జంగయ్య, కె.చారి, బి. శేఖర్, రంగారెడ్డి జిల్లాలోని దివ్యాంగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్‌పల్లిలో వర్షాల కోసం ప్రత్యేక ప్రార్థనలు

.ఈద్గాహ్‌లో 'సలాతుల్ ఇస్తిస్కా' నిర్వహణ..

.పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్ పల్లి, జూలై 19.(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఓల్డ్ బోయిన్‌పల్లిలోని జామియా మస్జిద్ హుస్సైనీ ఆధ్వర్యంలో ఈద్గాహ్‌లో ఆదివారం ప్రత్యేక సలాతుల్ ఇస్తిస్కా (వర్ష ప్రార్థన) నిర్వహించారు.ఈ ప్రత్యేక ప్రార్థనలకు మౌలానా మొహమ్మద్ ఖాలిద్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురవాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో జీవించాలని అల్లాహ్‌ను వేడుకుంటూ ప్రత్యేక దువా చేశారు.ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొని ప్రార్థనల్లో భాగమయ్యారు.అనంతరం రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి వ్యవసాయం అభివృద్ధి చెందాలని, ప్రజల జీవనోపాధి మరింత మెరుగుపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జామియా మస్జిద్ హుస్సైనీ అధ్యక్షులు మీర్ మజ్హర్ హుస్సేన్, ఉపాధ్యక్షులు మసూద్ పటేల్, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, షేక్ అహ్మద్, రషీద్, ఖలీల్, నదీమ్ పటేల్, అతీక్, షేక్ ఖాజా, ఇల్యాస్ బేగ్, డివిజన్ సెక్రటరీ హరినాథ్, బుర్రి యాదగిరి, ఉదయ్, మస్జిద్ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో పోచమ్మకు కుమ్మరుల తొలి బోనం

**ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్**



**ఉప్పల్,జూలై19,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ కుమ్మరి సంఘం కులస్తులు ఆదివారం పోచమ్మకు తొలి బోనం సమర్పించారు, ఉప్పల్ కుమ్మరుల తొలి బోనం పోచమ్మకు సమర్పించే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ హాజరయ్యారు, అనంతరం కుమ్మరి సంఘం ఆడపడుచుల తో కలిసి పోచమ్మకు ప్రత్యేక పూజలు చేశారు,కార్యక్రమంలో ,గుమిడెల్లి మల్లేష్, యాదయ్య, భాస్కర్,కృష్ణ,శ్రీనివాస్ మహేష్, సత్యనారాయణ, ఉప్పల్ కుమ్మరి సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# హబ్సిగూడలో ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ ప్రారంభం

**మందుముల పరమేశ్వర్ రెడ్డి దేశాలతో నూతన హెల్ప్ డెస్క్ ఏర్పాటు**

**ప్రారంభించిన డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి**

**డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి**



**ఉప్పల్,జూలై19,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ఆద్వర్యంలో స్ట్రీట్ నంబర్ 8లోని గాంధీ గిరిజన బస్తీకి కమాన్ వద్ద ఏర్పాటు చేసిన నూతన హెల్ప్ డెస్క్ ను నేడు ప్రారంభించడం జరిగింది. హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ఈ సహాయ కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కంది శ్రవణ్ రెడ్డి కోరారు. భారత ప్రజాస్వామ్యం కల్పించిన ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీఎల్వో లతో కలిసి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేశారు. ఎన్యూమరేషన్ ఫారాలను నింపడంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి హబ్సీగూడ మాజీ డివిజన్ ప్రెసిడెంట్ గన్నారం విజయ్ కుమార్, జనరల్ సెక్రటరీ ధర్మా నాయక్, సీనియర్ నాయకులు మురళీ కృష్ణ ముదిరాజ్, రాజు నాయక్, కిషన్ నాయక్, మాలు నాయక్, గుండు రాజన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, సుమన్ నాయక్, లక్ష్మీ నారాయణ, శివ, అనిల్ మామిడాల, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి బస్తీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్న శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, జూలై 19 ప్రజా జ్యోతి** అల్వాల్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ అల్వాల్ కుమ్మరి బస్తీలో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకుడు అరుణ్తో కలిసి పర్యటించి కాలనీవాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రాంతంలోని పలు మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ప్రాంతంలో తాగునీటి కనెక్షన్ల కొరత, రోడ్ల నిర్మాణం చేపట్టాల్సిన అవసరం, విద్యుత్ సరఫరాలో నెలకొన్న సమస్యలు తదితర అంశాలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను ఓర్పుగా విన్న శాంతి శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి వీటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడం తమ ప్రధాన బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. స్థానికుల సహకారంతో ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆమె పర్యటన పట్ల కుమ్మరి బస్తీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, తమ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించినందుకు మాజీ కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# లక్ష్మీనగర్‌లో మురుగునీటి పనుల పురోగతిని పరిశీలించిన శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, జూలై 19 ప్రజా జ్యోతి** లొత్కుంటలోని లక్ష్మీనగర్ ప్రాంతంలో కొనసాగుతున్న మురుగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. పనుల పురోగతిని స్వయంగా పరిశీలిస్తూ, అవి నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్‌తో మాట్లాడిన శాంతి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ప్రజలకు అసౌకర్యం కలగకుండా నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు. మిగిలిన పనులను మరింత వేగంగా చేపట్టడంతో పాటు నిర్మాణ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మురుగునీటి పైప్‌లైన్ పనులు పూర్తయిన అనంతరం లక్ష్మీనగర్ ప్రాంతంలో మురుగునీటి పారుదల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, స్థానిక ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని శాంతి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# ఉప్పల్ లో పోచమ్మకు కుమ్మరుల తొలి బోనం

### ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,జూలై19,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ లో బోనాల సందడి మొదలైంది. ఆదివారం పోచమ్మకు కుమ్మరులు తొలి బోనం చేశారు. కుమ్మరుల తొలి బోనంకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కుమ్మరి పెద్దలతో కలిసి ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పోచమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గుమిడెల్లి నారాయణ గుమిడెల్లి యాదయ్య గుమిడెల్లి మల్లేష్, భాస్కర్ ,బుల్లెట్ కృష్ణ గుమిడెల్లి రాజు,గుమిడేలి మహేష్,పొట్లూరి కృష్ణ పొట్లూరి వెంకటేష్,పొట్లూరి శ్రీనివాస్,మహేష్,సదాసాయి భిక్షపతి,గుమిడేలి శ్రీనివాస్,గుమిడెల్లి అశోక్, ప్రశాంత్ రెడ్డి, నరేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

# భగాయత్ ఫేస్-2లో సమస్య ల పరిష్కారానికి కృషి

### ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ పరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్,జులై19,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ ఫేస్-2లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇక్కడి వాసవి మెట్రో పోలిస్ గ్రేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ ఆహ్వానం మేరకు పరమేశ్వర్‌రెడ్డి ఆదివారం పేస్-2లో విస్తృతంగా పర్యటించారు. అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పలు సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా వాసవి మెట్రో పోలిస్ గ్రేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ ప్రతినిధులు పరమేశ్వర్‌రెడ్డి దృష్టికి పలు సమస్యలను తెచ్చారు. దేవాలయం, కమ్యూనిటీ సెంటర్‌కు కేటాయించిన స్థలాల పరిరక్షణకు ప్రహారీగోడలను నిర్మించాలని కోరారు. ఇదే కాకుండా కాలనీలో పెండింగ్‌లో ఉన్న అప్రోచ్ రహదారులను సైతం నిర్మించడంతో పాటు ఉన్న రహదారులను మరమ్మతు చేయించాలన్నారు. ఇక్కడి ఖాళీ స్థలాలలో వ్యర్థాలను పోస్తుండటంతో దుర్గంధంగా మారిందన్నారు. పోలీసుల నిఘాను సైతం పెంచాలన్నారు. వాసవి మెట్రో పోలిస్ గ్రేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ ప్రతినిధులు ప్రస్తావించిన అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు. స్థలాల పరిరక్షణకు ప్రహారీగోడల నిర్మాణంతో పాటు రహదారుల ఏర్పాటు, మరమ్మతులను సైతం చేపట్టనున్నట్టుగా చెప్పారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు

# మిరియాల ప్రీతమ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

### మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు బ్యాగుల పంపిణీ



**శేరిలింగంపల్లి,జూలై 19 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్,ఎక్స్ పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు గారు హాజరై కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపారు. సమాజ సేవకు ప్రాధాన్యతనిస్తూ మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు గిడుగు రుద్రరాజు చేతుల మీదుగా విద్యార్థులకు బ్యాగులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సహాయం అందించడం ద్వారా మిరియాల ప్రీతమ్ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు విహెచ్ హనుమంతరాయు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఎంబీసీ మాల్ చైర్మన్ జెర్రీపాటి జైపాల్ మాజీ తాజా కార్పొరేటర్ రఘునాథరెడ్డి మెట్టు కుమార్ యాదవ్ రాగం నాగేందర్ యాదవ్ గారు తదితరులు పాల్గొన్నారు మిరియాల ప్రీతమ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సర్" ప్రక్రియ సాఫీగా సాగేలా సహాయ కేంద్రాలు పని చేయాలి.

### కాంగ్రెస్ శ్రేణులకు మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పిలుపు



**ఉప్పల్,జూలై19,(ప్రజాజ్యోతి):** సర్ ప్రక్రియ సాఫీగా, వేగవంతంగా సాగేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ విజయపురి కాలనీ వద్ద కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్ సహాయ కేంద్రాన్ని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఆదివారం పరిశీలించారు.

నిజమైన ఓటర్లకు సర్ ప్రక్రియ తో ఎలాంటి నష్టం లేకుండా చూడాలని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బీఎల్‌ఓతో సమన్వయం చేసుకుంటూ ఓటర్లకు సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ తెలకల మోహన్ రెడ్డి,బజారు జగన్నాథ గౌడ్,తుమ్మల దేవీ రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ, విజయపురి కాలనీ అధ్యక్షులు లింగారెడ్డి,రాజేందర్ రెడ్డి,, కంచమీద శ్రీనివాస్, అన్వర్ పాషా, మహేందర్ రెడ్డి, ఖాజా మౌలానా, బొమ్మాజీ రత్నం, వెంకటేష్, నరసింహారెడ్డి, బుడిగ మల్లేష్, మోహన్ నాయక్, కచింత కింది శ్రీనివాస్, అనిల్ కుమార్, సురేష్ యాదవ్ ,ఉపేందర్ యాదవ్ మౌలానా, ఖాదర్ భాషా, నాగూర్ భాష, మల్లికార్జున్, బజార్ నవీన్ గౌడ్, జిలకపల్లి పెద్దిరెడ్డి, బుచ్చిరెడ్డి, జంగారెడ్డి, రామారావు, శ్రీకాంత్ గౌడ్, మమత ,విజయలక్ష్మి, శాంతి, స్వరూప ,భవాని తిరుమల, మహిమ, అనురాధ సునీత, రేణుక,ఎ ,రేణుక,డి వెంకటేష్, సంతోష్, ఎల్లమ్మ ,అనిత బసవమ్మ,ప్రమీల ,మంజుల శంకరమ్మ ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# భజన బృందం రాష్ట్రస్థాయి గుర్తింపు తేవడం హర్షనీయం

### ఉప సర్పంచ్ రెడ్డమోని శిరీష వెంకటేష్ యాదవ్

### రాష్ట్రస్థాయిలో ఆకట్టుకున్న భజన బృందం భక్తి గానం హనుమాన్ దేవాలయంలో బృందానికి ఘన సన్మానం



**యాచారం, జూలై 19 (ప్రజాజ్యోతి):** ఆధ్యాత్మిక సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా భజన బృందం ప్రదర్శించిన భక్తి గానం రాష్ట్రస్థాయిలో ఆకట్టుకోవడం హర్షనీయమని ఉప సర్పంచ్ రెడ్డమోని శిరీష వెంకటేష్ యాదవ్ చెప్పారు. తెలంగాణ కుమ్మరుల గోల్కొండ బోనాల ఉత్సవాల్లో మల్కీజుగూడకు చెందిన భజన బృందం ప్రదర్శించిన భక్తి గానం రాష్ట్రస్థాయిలో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో భజన బృందాన్ని ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉప సర్పంచ్ మాట్లాడారు. ఆధ్యాత్మికంగా భజన బృందం మరింత రాణించేలా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. రాష్ట్రస్థాయిలో ప్రశంసలు అందుకున్న భజన బృందాన్ని అభినందిస్తున్నామన్నారు. భజనలు, భక్తి గీతాలను రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లి భజన బృందం ప్రశంసలు పొందడం గ్రామానికి గర్వకారణం అన్నారు. ఇదే తరహాలో భజన బృందం భవిష్యత్తులో మరెన్నో భజనలు, భక్తి గీతాల ప్రదర్శనలతో గ్రామానికి వన్నె తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భజన బృంద సభ్యులు తదితరులు ఉన్నారు.

# హస్మత్‌పేట్ మోడల్ మార్కెట్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన

### ఓటర్ల నమోదు పారదర్శకంగా నిర్వహించాలని మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సూచన



**బోయిన్ పల్లి, జూలై 19.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట్ మోడల్ మార్కెట్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల నమోదు, వివరాల సవరణ, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగవంతంగా, పారదర్శకంగా సేవలు అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం అక్కడికి వచ్చిన ప్రజలతో మాట్లాడి ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకుని అవసరమైన సవరణలు, నమోదులు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ హరినాథ్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇజాజ్, గడ్డం నర్సింగ్ రావు, శ్రీశైలం చారి, గణేష్, రాజు గౌడ్, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### కోకాపేటలో శ్రీ పూరి జగన్నాథ స్వామివారి రథయాత్ర మహోత్సవం

### పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు



**రాజేంద్రనగర్, జూలై 19 (ప్రజా జ్యోతి)** జగన్నాథ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి సర్కిల్ కోకోపేట్ పరిధిలోని హరే కృష్ణ హరే రామ ఫౌండేషన్ ఆధ్వర్యం లో నేడు ఘనంగా నిర్వహించిన శ్రీ పూరి జగన్నాథ స్వామివారి రథయాత్ర మహోత్సవం మరియు ప్రత్యేక పూజా కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్నాథ స్వామివారి రథయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ భక్తిశ్రద్ధలతో స్వామివారికి నమస్కరించి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, జగన్నాథ స్వామివారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయం, పాడి పరిశ్రమతో పాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. అదేవిధంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరూ ఆనందంగా, సుభిక్షంగా జీవించాలని, నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు జగన్నాథ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

# శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో

### మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్,జూలై19,(ప్రజాజ్యోతి):** బీరప్ప గడ్డ డివిజన్లోని బుడిగ జంగం కాలనీ లో శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవి ఆలయం గతంలో చిన్నదిగా ఉండి నిత్య దూప దీప నైవేద్యాలకు పూజలు నిర్వహించుటకు అనుకూలంగా లేకపోవడంతో బస్తీ వాసులు మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ గారిని నూతన ఆలయాన్ని నిర్మింపజేయాలని అభ్యర్థించడం జరిగింది. తప్పకుండా నూతన ఆలయం ధూప దీప నైవేద్యానికి పూజలకు అనుకూలంగా ఉండే విధంగా ఆలయాన్ని నిర్మింప చేస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారంగా వారికి కొత్త ఆలయాన్ని సొంత నిధులతో నిర్మింపజేసి ఈరోజు ఆ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్నారు,అనంతరం మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఆలయాన్ని నిర్మింప చేసే అవకాశం కలగడం పూర్వజన్మ సుకృతం అని ఆ నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు డివిజన్ ప్రజలందరిపై ఉండాలని కొనియాడారు. అదేవిధంగా గుడి నిర్మాణంలో మరియు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో సహాయ సహకారాలు అందించిన వారందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. మూడు రోజులు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కన్నయ్య పంతులు మరియు వేద పండితుల ఆధ్వర్యంలో ఎంతో అంగరంగ వైభవంగా జరిగింది .కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఎంపీ ఈటల రాజేందర్,ఉప్పల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్,మాజీ ఉప్పల్ మున్సిపల్ చైర్మన్ శివారెడ్డిబుడగ జంగాల సంఘం అధ్యక్షులు నిదాన కవి శ్రీరాములు,వివిధ పార్టీల నాయకులు కాలనీ బస్తీ వాసులు పెద్ద ఎత్తున నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**ఉప్పల్,జూలై19,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం పేరిణి శ్రీనివాస్ శిష్య బృందం ఆంధ్రనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, అలరింపు , గంగాధర, శ్రీ మహా గణపతిమ్,







నిన్ను మించిన, అగణిత, శబ్ద పల్లవి, నవగ్రహాలు, తిల్లాన అంశాలను కళాకారులూ స్వాతి, నవ్య శ్రీ, తేజస్వి, శాన్విక, మనస్విని, లాస్య , సుజాత, రిషిక, చతుర్వి, ఆర్య, హిమగౌరి, సుజాత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# మిరియాల ప్రీతమ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, జూలై 19 (ప్రజాజ్యోతి):** సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువైన యువ నాయకుడు మిరియాల ప్రీతమ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా శేర్లింగంపల్లి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై మిరియాల ప్రీతమ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్న అరికెపూడి గాంధీ, మిరియాల ప్రీతమ్ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మిరియాల ప్రీతమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యారంగ సమస్యలపై ఆగస్టు 1 మహాధర్నా

**విద్యారంగ సమస్యలు పరిష్కరించాల్సిందే**
**కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సీరియస్ వార్నింగ్**
**ఆగష్టు 1న టి పి యు ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నాకు పిలుపు**

**శేరిలింగంపల్లి, జూలై 19 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ ఎల్ బి నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదివారం విద్యారంగ.. సమస్యలపై టి పి యు ఎస్ ఆధ్వర్యంలో కీలక సమావేశం పాల్గొన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లు ఏవిఎన్ రెడ్డి, మల్క కొమరయ్య,ఈ పి యు ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పెంటయ్య, హైదరాబాద్ బాధ్యులు తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు ఈ సందర్భంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలు,పరిష్కార మార్గాలు, భవిష్యత్ కార్యాచరణపై కీలక చర్చలు అనంతరం ఆగష్టు 1న నిర్వహించబోయే..చలో హైదరాబాద్ మహాధర్నా కు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఎమ్మెల్సీ ఏబిఎన్ రెడ్డితో కలిసి రిలీజ్ చేసిన ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ఎమ్మెల్సీ కొమరయ్య కామెంట్స్ సమిష్టి పోరాటాలతోనే విద్యారంగ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం విద్యారంగ, ఉపాధ్యాయుల ప్రతినిధిగా నిత్యం ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటా రాష్ట్రంలో విద్యారంగాన్ని బి ఆర్ ఎస్, కాంగ్రెస్ లు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయి గత పదేళ్లలో
బి ఆర్ ఎస్ మోసపూరిత హామీలతో సరిపెడితే.ఇప్పుడున్న కాంగ్రెస్ అరకోర నిధులు కేటాయిస్తూ.., బకాయిలు ఇవ్వకుండా దుర్మార్గంగా వ్యవహారిస్తోంది విద్యారంగానికి
ఇచ్చిన హామీలు మర్చిపోయిన కాంగ్రెస్ సర్కారుని అడుగడుగునా నిలదీస్తాం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, గురుకులాలు,మోడల్ స్కూల్ టీచర్ల సమస్యల వెంటనే పరిష్కరించాలి ఇందుకోసం ఉపాధ్యాయ సంఘాలన్నీ కలిసి రావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది



ఐక్యపోరాటాలతోనే మన సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది.ఈ ఆగస్ట్ 1 న ఇందిరా పార్క్ వద్దా నిర్వహించబోయే మహాధర్నా ను విజయవంతం చేయాలి - పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు,టి పి యు ఎస్, ఇతర యూనియన్ నేతలు తరలి రావాలి ఆయన కోరారు.

# వరుణ దేవుడి..కరుణ కోసం పడకల్ గ్రామంలో ప్రత్యేక పూజలు

**కప్పలకు పెళ్లి చేసి దేవుడిని వర్షం కోసం వేడుకున్న గ్రామస్తులు**
**కప్పల ఊరేగింపులతో గ్రామంలో ఆకట్టుకున్న చిన్నారుల సందడి**





**తలకొండపల్లి,జూలై 19 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామ సర్పంచ్ డోకురు సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వర్షాల కోసం గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆదివారం ఉదయం పెద్ద ఎత్తున మహిళ తల్లులు,గ్రామస్తులతో కలిసి సర్పంచ్ డోకూరు సునీత ప్రభాకర్ రెడ్డి బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు.వానాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా చినుకు రాక నేల చిత్తడిగాక రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేద వ్యక్తం చేశారు.ఆదివారం సాయంత్రం గ్రామంలో పిల్లలు దేవుల్లతో సమానమని వారి చేత కప్పతల్లి ఆట ఆడించి కప్పలతో గ్రామస్తులు ఊరేగింపు చేసి కప్పలకు పెళ్లిళ్ల చేశారు.అంతకుముందు గ్రామంలో రోకలి బండకి కప్పలను కట్టి పసుపు,కుంకుమ పెట్టి వరుణుడికి మొక్కులు చెల్లించుకుని గ్రామ వీధుల వెంబడి చిన్నారులచే ఊరేగింపు చేశారు.ఈ సందర్భంగా గ్రామ మహిళలు బోనం కుండలు తలపై పెట్టుకుని ఊరేగింపుగా బయలుదేరారు.కుండలకు పసుపు,వేపాకులు,పూలతో అలంకరించి దేవతకు నైవేద్యంగా సమర్పించారు.గ్రామ పెద్దలు,యువకులు ఊరేగింపులో తోడుగా నిలిచి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ డోకూరు సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ....మంచి వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని,ప్రజలు సుభిక్షంగా ఉండాలని గ్రామ దేవతను ఆయన ప్రార్థించారు.అనంతరం గ్రామం చివర్లలో ఉన్న పెద్ద చెరువు వద్ద అమ్మవార్లకు బోనాలు సమర్పించి వరద పాశాన్ని భక్తులకు పంచి పెట్టడం జరిగింది.వర్షం కోసం ఇలాంటి సంప్రదాయ పూజలు చేయడం వల్ల దేవత అనుగ్రహం కలుగుతుందని సర్పంచ్ డోకురు సునీత ప్రభాకర్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాఘవేందర్ గౌడ్,మాజీ ఎంపిటిసి నర్సమ్మ,వార్డు సభ్యులు బురిగల్ల రాధికా రమేష్,నాయకులు చెవిటి కృష్ణ,బురమోని శ్రీశైలం,తుల తిరుపతి,జినుకుంట్ల శ్రీను,వజిత్ గౌస్,బషీర్,జినుకుంట్ల నరేష్,బండగల్ల రామస్వామి,బురిగల్ల రమేష్,చెవిటి కుమార్,జనిగే నరసింహ,బురిగల్ల నరసింహ,చెవిటి మధు,కావలి చింటు తదితరులు ఉన్నారు.

# వర్షాల కోసం జీవన్గిలో కప్ప కావడి ప్రారంభం

**ఎల్లమ్మ లంద గుడిలో ప్రత్యేక పూజలు**
**రామోజీ రామ జానపద పాటలతో మహిళలు ప్రార్థనలు**



**బషీరాబాద్ జూలై 19 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ గ్రామ మహిళలు ఆదివారం సాంప్రదాయ బద్ధంగా కప్ప కావడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని లంద ఎల్లమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి సాంప్రదాయ ప్రకారం రోకలికి కప్పను యాప కొమ్మలు కట్టి చిన్నారులు అటు సైడ్ ఒక్కరు ఇటు సైడ్ ఒకరు పట్టుకొని గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కప్ప కావడి గ్రామమంతా ఊరేగిస్తూ మహిళలు సాంప్రదాయ జానపద గీతాలు అలపించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు రామోజీరామ ప్రత్యేకంగా పాడిన జానపద పాటలు కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆకర్షణయంగా నిలిచాయి.

**మహిళలు అలపించిన పాటల్లో..**

పంటలు వేసిరి... రామోజీ రామ..
సదులే కట్టిరే... రామోజీ రామ..
సంకల పెట్టిరే... రామోజీ రామ..

అంటూ వర్ష దేవుడిని వేడుకుంటూ గ్రామ వీధులలో భక్తిశ్రద్ధలతో కప్ప కావడి నిర్వహించారు. గ్రామంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని రైతులు కష్టాలు తొలగాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మహిళలు కొనిగేరి నర్సమ్మ,పోతురాజు శాంతమ్మ భీమమ్మ, తోట మాణిక్యమ్మ, కొనిగేరి రాములమ్మ, వెంకటమ్మ లాలమ్మ, బాలమ్మ, సమ్మమ్మ, కిష్టమ్మ, మొగులమ్మ, రాములమ్మ,

# కొత్తచెరువు నాలా పూడిక తొలగింపునకు అడ్డంకి

**భవాని థియేటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సాయిరాం కాలనీవాసుల డిమాండ్**

**పరిగి, జూలై 19 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో ఉన్న కొత్తచెరువు నాలాలో పూడిక తొలగింపు పనులను అడ్డుకున్న భవాని థియేటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సాయిరాం కాలనీ వాసులు డిమాండ్ చేశారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. ఆదివారం స్థానిక కౌన్సిలర్ ఎండి ఎజాస్ ఆధ్వర్యంలో కొత్తచెరువు నాలాలో పూడిక తొలగింపు, ముళ్లపొదల తొలగింపు పనులు చేపట్టేందుకు జేసీబీని తీసుకువచ్చారు. అయితే నాలా స్థలం తనదేనని పేర్కొంటూ భవాని థియేటర్ యాజమాన్యం పనులను అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జేసీబీ డ్రైవర్‌తో పాటు కౌన్సిలర్ ఎండి ఎజాస్‌తో కూడా వాగ్వివాదానికి దిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.
నాలాలో పూడిక పేరుకుపోవడంతో వర్షాకాలంలో నీరు కాలనీలోకి, ఇళ్లలోకి చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి పూడిక తొలగింపు పనులు అత్యవసరమని కోరినా, ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు చేయనివ్వబోమని థియేటర్ యాజమాన్యం చెప్పడంతో జేసీబీని వెనక్కి పంపాల్సి వచ్చిందని స్థానికులు తెలిపారు.
కాలనీలోకి వరదనీరు రాకుండా చర్యలు తీసుకోవడానికి వచ్చిన ప్రజాప్రతినిధిని అడ్డుకోవడం సరికాదని సాయిరాం కాలనీ వాసులు దుర్గాప్రసాద్, మదన్‌మోహన్ చారి, ప్రవీణ్, రాంచందర్, చందు, మన్సూర్ బాబా, శ్రీనివాస్, కాశయ్య తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు.




కొత్తచెరువు నాలాలో పూర్తిస్థాయిలో పూడిక తొలగించి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని, పనులకు అడ్డుపడిన వారిపై మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు.

# నేడు పరిగిలో టిఎస్, సిపిఎస్ఇయు జనజాగరణ యాత్ర

**సీపీఎస్ రద్దు, ఉద్యోగుల హక్కుల సాధన కోసం భారీ ర్యాలీకి పిలుపు**

**పరిగి, జూలై 19 (ప్రజాజ్యోతి):** తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల సంఘం (టిఎస్, సిపిఎస్ఇయు) ఆధ్వర్యంలో నేడు పరిగి పట్టణంలో నిర్వహించనున్న జనజాగరణ యాత్రను విజయవంతం చేయాలని సంఘ నాయకులు సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల హక్కుల సాధన, సీపీఎస్ రద్దు వంటి ప్రధాన డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న జనజాగరణ యాత్రలో భాగంగా పరిగి నియోజకవర్గ కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం పరిగి పట్టణంలోని కొడంగల్ చౌరస్తా వద్ద జనజాగరణ యాత్రకు స్వాగతం పలకనున్నట్లు తెలిపారు. అనంతరం కొడంగల్ చౌరస్తా నుంచి పాత ఎంఆర్వో కార్యాలయం ఎదుట ఉన్న సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అక్కడ బహిరంగ సమావేశం చేపట్టనున్నట్లు వెల్లడించారు.
సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై సంఘీభావాన్ని చాటుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిఎస్, సిపిఎస్ఇయు నాయకులు విజ్ఞప్తి చేశారు.



# ఉద్యోగాల భర్తీతో నిరుద్యోగుల్లో కాంగ్రెస్ వెలుగులు

**టిపిసిసి ఓబీసీ విభాగం స్టేట్ కోఆర్డినేటర్ సుధాకర్**
**యువతను విస్మరించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం**



**యాచారం, జూలై 19 (ప్రజాజ్యోతి):** పదేళ్ల గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో యువత ఎదుర్కొన్న ఇబ్బందులకు బాధ్యులు ఎవరో బిఆర్ఎస్ నాయకులు స్పష్టం చేయాలని టిపిసిసి ఓబీసీ విభాగం స్టేట్ కోఆర్డినేటర్ వరికుప్పల సుధాకర్ అన్నారు. సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో బిఆర్ఎస్ నిర్వహించిన యువ సంగ్రామ సభపై ఆదివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులు యువత గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను నాయకులు గుర్తు చేసుకోవాలన్నారు. గత పది ఏళ్లలో యువతను పూర్తిగా విస్మరించిందని యువ సంగ్రామం పేరుతో యువత ఇప్పుడు గుర్తొచ్చిందా అన్నారు. గత ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేదని ఉద్యోగ నోటిఫికేషన్లు వెలువరించడంలో జాప్యం ఎందుకు జరిగిందో స్పష్టం చేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దాదాపు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ కుటుంబాల్లో వెలుగులు నింపిందన్నారు. టీజీపీఎస్సీ ద్వారా మరో 450 ఉద్యోగాలు, 7437 పోలీసు ఉద్యోగాలను ప్రభుత్వం భర్తీ చేయనుందన్నారు. ఇంకా మరిన్ని ఉద్యోగాలు భర్తీ చేసేలా నియామక ప్రక్రియను కొనసాగించేలా ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలన నిబద్ధతకు ఇదే నిదర్శనం అన్నారు.

# విజయనగర్ కాలనీ ఫేజ్ -2 నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక.

**విజయనగర్ కాలనీ ఫేజ్ -2 అధ్యక్షులుగా ఉడుగు జగదీష్ గౌడ్**
**సమగ్ర అభివృద్దే లక్ష్యంగా కొత్త బృందం ఎన్నిక**



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై19(ప్రజాజ్యోతి)** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని హయత్ నగర్ కుంట్లూరు రోడ్డు లోని విజయనగర్ కాలనీ ఫేజ్-2 సంక్షేమ సంఘం ఎన్నికల్లో కాలనీవాసులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కాలనీ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులుగా భూక్యా హుక్యా నాయక్, విజయనగర్ కాలనీ ఫేజ్ 2 సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఉడుగు జగదీష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కుక్కనూరు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చొల్లేటి శ్రవణ్ కుమార్, సహాయ కార్యదర్శిగా కోవూరు లక్ష్మయ్య, కోశాధికారిగా దుప్పల్లి శ్రీనివాస్,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా పినమనేని జగదీష్ బాబు,కాటం నాగభూషణం, బోయపల్లి వెంకట్ రెడ్డి, మెరుగు కృష్ణ,బత్తుల శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు ఉడుగు జగదీష్ గౌడ్ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను సభ్యుల సహకారంతో గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తనపై నమ్మకంతో కాలనీ అధ్యక్షుడిగా ఏకగ్రీవం చేసిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మీ అందరి సహకారంతో అభివృద్ధి చేసుకుందామని కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని,పారదర్శకంగా సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అలాగే కాలనీలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు,రోడ్లు,డ్రైనేజీ, భద్రత వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. కాలనీవాసులందరికీ సహకారంతో ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కాలనీ పార్కు అభివృద్ధి, మురుగునీటి సమస్య, వీధి దీపాలు,పరిసరాల పరిశుభ్రత పై అవగాహనను నూతన కార్యవర్గం తీర్మానించింది.

# డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జేఏసీ నూతన కమిటీకి ప్రత్యేక శుభాకాంక్షలు

**బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కడల శ్రీశైలం**
**అందరి లక్ష్యం ఒకటే.. జీవో 641ను రద్దు చేయాలి**



**కొత్తూర్ జులై 19 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ జేఏసీ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కడల శ్రీశైలం ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కడల శ్రీశైలం మాట్లాడుతూ.. అందరి లక్ష్యం ఒక్కటే సిద్దాపూర్ జీవో 641ను వెంటనే రద్దు చేయాలని ఆయన అన్నారు.నూతన కమిటీ వెనుక బిఆర్ఎస్ తరపున యూత్ సభ్యులందరూ తమ వెంట ఉంటారని ఆయన అన్నారు.

# ఇక మీ ఓటు పదిలం

-ఓటు నమోదు ప్రక్రియలో బిఎల్ ఓ లు



**తాండూరు, జులై 19 ప్రజా జ్యోతి :-** తాండూరు నియోజకవర్గంలో ఓటర్ నమోదు ప్రక్రియ అన్ని ప్రాంతాలలో వేగంగా కొనసాగుతోంది. బూత్ లేవల్ అధికారులు(బిఎల్ ఓ )లు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరిస్తున్నారు. జాబితాలో ఉన్న ప్రకారం అడ్రస్ మార్పు చేయడం స్వంత గ్రామాన్ని ఎంపిక చేయడం కోసం అధిక ప్రాధాన్యత నిస్తున్నారు. బిఎల్ ఓ లు అందజేసిన ఫారం పూర్తి చేసి ఇవ్వడంతో ఇక మీ ఓటు పదిలం అని ఓటర్లకు భరోసా కల్పిస్తున్నారు. అర్హులైన వారందరూ కూడ తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని సంబందిత అధికారులు కూడ సూచిస్తున్నారు. తాండూరు మండలంలోని పలు గ్రామాల్లో ఓటర్ నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. అలాగే తాండూరు పట్టణంలో ఓటు నమోదు కోసం ఇంటింటి సర్వే చేస్తున్నారు. స్థానిక బిఎల్ ఓ కు మద్దతుగా ఇందిరానగర్ ప్రాంతంలో స్థానిక కౌన్సిలర్ ప్రత్యూష ఓటర్లకు అవగాహనా కల్పిస్తున్నారు. మీ వివరాలు అందజేసి త్వరగా ఓటు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ జాబితా సవరణ పనులు వేఘంగా జరుగుతున్నాయి.. బూత్ లేవల్ ఆఫీసర్ (బిఎల్ ఓ )లు క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు సేకరిస్తున్నారు. ఈ అవకాశం వచ్చేనెల మూడు వరకు ఉందని కౌన్సిలర్ ప్రజలకు సూచించారు.

# ఎల్నీనో ప్రభావాన్ని తట్టుకునేందుకు సిల్క్ వాలంటీర్లకు జూబ్లీహిల్స్‌లో ప్రత్యేక శిక్షణ

రంగారెడ్డి జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధ్యక్షులు శక్రు నాయక్





**తలకొండపల్లి,జులై 19 (ప్రజాజ్యోతి)** వాతావరణ మార్పులు,ఎల్నీనో ప్రభావంతో పట్టుపురుగుల పెంపకం దెబ్బతినకుండా రైతులను అప్రమత్తం చేసేందుకు తెలంగాణ సెరికల్చర్ శాఖ కీలక నిర్ణయం తీసుకుందని రంగారెడ్డి జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధ్యక్షులు శక్రు నాయక్ ఆదివారం తెలిపారు.ఇందులో భాగంగా నేడు జూబ్లీహిల్స్‌లోని డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ కార్యాలయంలో సిల్క్ వాలంటీర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధ్యక్షులు శక్రు నాయక్ తెలిపారు.ఎల్నీనో కారణంగా ఉష్ణోగ్రత,తేమలో వచ్చేహెచ్చుతగ్గులు పట్టు నాణ్యత,దిగుబడిపై ప్రభావం చూపుతున్నాయని ఆయన అన్నారు.ఈ సమస్యను అధిగమించేందుకు సెంట్రల్ సిల్క్ బోర్డ్ సైంటిస్టులు స్వయంగా హాజరై వాలంటీర్లకు సాంకేతిక శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు.ఎల్నీనో సమయంలో పట్టుపురుగుల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,నాణ్యతను కాపాడే పద్ధతులు,దిగుబడి పెంపునకు అవసరమైన చర్యలపై వారికి అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు.శిక్షణ పూర్తయిన వెంటనే వాలంటీర్లు గ్రామస్థాయిలో రైతులను కలిసి శాస్త్రవేత్తల సూచనలను వివరించనున్నారు.దీని ద్వారా ఎల్నీనో ప్రభావాన్ని కనిష్ట స్థాయికి తగ్గించి రైతులకు ఆర్థికంగా అండగా నిలవడమే లక్ష్యమని అధ్యక్షులు పేర్కొన్నారు.రాష్ట్రంలోని 8 జిల్లాల నుంచి మొత్తం 34 మంది సిల్క్ వాలంటీర్లు ఈ శిక్షణలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా నుంచి 5 మంది వాలంటీర్లు హాజరవుతున్నారని ఆయన వెల్లడించారు.ఇలాంటి అవగాహన కార్యక్రమాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని,వాలంటీర్లు ఇచ్చే సూచనలు పాటించాలని రంగారెడ్డి జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధ్యక్షులు శక్రు నాయక్ విజ్ఞప్తి చేశారు.

# టీవీఎన్ఎస్ అధ్యక్షుడిపై కేసు నమోదు

సెయింట్ మాటిల్డాస్ స్కూల్ కరస్పాండెంట్ ఫిర్యాదు




**ఉప్పల్,జూలై19,(ప్రజాజ్యోతి):** ఉప్పల్‌లోని సెయింట్ మటిల్డాస్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ జాన్సన్ జాన్ మాథ్యూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, తనను టి వి యన్ ఎస్ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడిగా పరిచయం చేసుకున్న నరేందర్ ఎం అనే వ్యక్తిపై కేసు నమోదు చేయబడింది. ఫిర్యాదు ప్రకారం, సదరు వ్యక్తి అనుమతి లేకుండా పాఠశాల ప్రాంగణంలోకి ప్రవేశించి పాఠశాల యాజమాన్యాన్ని డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో పాటు, నిరాకరించడం తో బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపించబడింది. అనంతరం పాఠశాలపై మండల విద్యాధికారికి ఫిర్యాదు చేసి, అదే ఫిర్యాదును వాట్సాప్ స్టేటస్ విద్యార్థుల తల్లిదండ్రులకు పంపించి పాఠశాల ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ప్రచారం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొనబడింది. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.

# ఘనంగా సిత్లా పండుగ ::

ప్రకృతిని పూజించే గొప్ప సంస్కృతి గిరిజన సంస్కృతి....

బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు నెహ్రూ నాయక్



వికారాబాద్ జిల్లా కోడంగల్ నియోజకవర్గం బొంరాస్ పేట్ మండలంలో వివిధ తండాల్లో సిత్ల పండుగ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు నెహ్రూ నాయక్ మాట్లాడుతూ మండలంలోని బోట్లవాని తండా, బపల్లి తండా, దేవుల నాయక్ తండా,లోతు కుంట తండా , సూర్య నాయక్ తండా, మరియూ వివిధ తండాలో సిత్ల పండుగను ఘనంగా నిర్వహించారు, భారతదేశంలో భిన్న సంస్కృతిలో బంజర సంస్కృతి ఒకటి వారి యొక్క కట్టు బొట్టు వేషధారణ వస్త్రధారణ భాష ప్రత్యేకమైనది ఈ దేశంలో ప్రకృతిని పూజించే ఏకైక జాతి గిరిజన జాతి పాడి పశువులను నమ్ముకుని అడవి తల్లిని నమ్ముకొని అడవిని చదివిన చేసి అందులో జీవనం కొనసాగించి అడవిని కాపాడుతూ పశు సంపద వ్యవసాయాన్ని వృత్తిగా చేసుకొని బతికే గిరిజనులు బంజారా ఆరాధ్య దైవం సంస్కృతి సంప్రదాయాల్లో భాగంగానే ఈ శీతల పండుగ ను జరుపుకుంటారు, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ,గిరిజనలు, ప్రజలు సుఖసంతోషాలతో పడి పశువులు ఆరోగ్యంగా ఉండాలని, అమ్మవారికి నైవేద్యం సమర్పించి, సిరిసంపదలతో ఉండాలని చెప్పేసి సేవలాల్ మహారాజ్ ,మరియమ్మ మాత పూజ చేస్తురు , ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# చెయ్యి ఎత్తితే గాలిలో ప్రాణాలు కలిసిపోతాయి

-కర్ర సాయంతో విద్యుత్ తీగలను పైకెత్తిన ఇంటి యజమాని
-ప్రాణాలను అరచేతులో పెట్టుకొని
ఇంట్లో నివసిస్తున్నాం
-ప్రాణాలు పోయిన తర్వాత అధికారులు స్పందిస్తారా !
-ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోని విద్యుత్ అధికారులు





**బషీరాబాద్ జూలై 19 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కొర్విచెడ్ గ్రామానికి చెందిన బొప్పలి నర్సింలు ఇంటి పైనుంచి ప్రమాదకరంగా విద్యుత్ తీగలు వేలాడుతూ ఉండడంతో కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురి అవుతున్నారు. స్లాబ్ భవనం పైభాగానికి అత్యంత సమీపంగా విద్యుత్ తీగలు ఉండడంతో చెయ్యి ఎత్తితే తాకితే ప్రమాదకర పరిస్థితి ఉంది. తీగలు ఇంటి పైకి తగలకుండా ఉండేందుకు ఇంటి యజమాని కర్ర సాయంతో వాటిని పైకి ఎత్తి తాత్కాలికంగా నిర్వహించుకుంటున్నాడు. ప్రతిరోజు ప్రాణాలను అరిచేతులు పెట్టుకొని ఇంట్లో నివసిస్తున్నామని. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో జీవిస్తున్నామని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి సమస్యపై పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇంటి యజమాని ఆరోపించారు ప్రాణాలు పోయిన తర్వాత అధికారులు స్పందిస్తారా అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనుకోని ప్రమాదాలు జరగకముందే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ తీగలను సురక్షితమైన ఎత్తుకు మార్చి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నేడు బషీరాబాద్ మండలంలో విద్యుత్ అంతరాయం

వినియోగదారులు సహకరించాలి



**బషీరాబాద్ జూలై 19 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అంతరాయాన్ని దృష్టిలో ఉంచుకొని సహకరించాలని తాండూర్ విద్యుత్ శాఖ అధికారులు కోరారు. తాండూర్ సబ్ డివిజన్ పరిధిలో 220 /132 కె.వి తాండూర్ సబ్ స్టేషన్ పవర్ ట్రాన్స్ఫార్మర్ ( పి టి ఆర్) వార్షిక నిర్వాహణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో జూలై 20 సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేనున్నట్లు తాండూర్ ఏ డి ఈ శంకర్ ఒక ప్రకటన తెలిపారు. ఈ సమయంలో బషీరాబాద్ మండలం వివిధ గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున వినియోగదారులు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని అధికారుల విజ్ఞప్తి.

# ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు నీటి హక్కులు దక్కేలా చర్యలు తీసుకోవాలి..

ప్రాణహిత-చేవెళ్ల, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులపై పునరాలోచన అవసరం: ముకుంద నాగేశ్వర్



**పరిగి, జూలై 19 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజల తాగునీరు, సాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రాణహిత-చేవెళ్ల, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల అమలుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని బీజేపీ నాయకులు ముకుంద నాగేశ్వర్ కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పలువురు రిటైర్డ్ ఇంజనీర్లు, అప్పటి ప్రభుత్వాల నిర్ణయాల కారణంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు కృష్ణా, గోదావరి జలాల ప్రయోజనం అందలేదని ఆరోపించారు. 2008లో శంకుస్థాపన చేసిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును యథావిధిగా పూర్తి చేసి ఉంటే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సుమారు రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని పేర్కొన్నారు. అదే విధంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జూరాల జలాల ఆధారంగా అమలు చేసి ఉంటే మరో మూడు లక్షల ఎకరాలకు నీరు అందే అవకాశముండేదన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సాగునీరు, తాగునీరు అందకపోవడం వల్ల భూగర్భ జలాలు క్రమంగా తగ్గిపోతున్నాయని, భవిష్యత్తులో హైదరాబాద్ నగరానికి కూడా నీటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొందరు రిటైర్డ్ ఇంజనీర్లు కృష్ణా, గోదావరి జలాలను ఇతర ప్రాంతాలకు మళ్లించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించిన ఆయన, ఇప్పటివరకు కృష్ణా, గోదావరి జలాలు అందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అన్ని ప్రాంతాల ప్రజల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని నీటి పంపిణీ, ప్రాజెక్టుల అమలులో సమతుల్యత పాటించాలని ముకుంద నాగేశ్వర్ సూచించారు.

# పేదింటి చదువుకై ఆర్థిక ప్రోత్సాహం అందజేత

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం

రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్



**తలకొండపల్లి,జులై 19 (ప్రజాజ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అన్నారు.తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన ఎండి.మైనోద్దీన్ కూతురు హీనా బేగం ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది.వారికి ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ చదువుకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీ ప్రకారం ఆదివారం ఈనా బేగం చదువుల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు.సహాయం పొందిన కుటుంబ సభ్యులు సర్పంచ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ...ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని ఆయన అన్నారు.గ్రామంలో ఇప్పటికే ఆడపడుచుల పెళ్లి కానుకగా రూ.10వేల రుపాయల అందించి చీరసారే పెట్టడం జరుగుతుందని వారు తెలిపారు.ఏ సమయంలో ఆపద వచ్చినా తనదైన శైలిలో గ్రామానికి,ప్రజలకు ఎల్లప్పుడూ సేవలందిస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ జనరల్ సెక్రెటరీ శేఖర్ ముదిరాజ్,శివ ముదిరాజ్,రమేష్ ముదిరాజ్,మహేష్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తలకొండపల్లి,జూలై 19 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో 1993-94 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం జగబోయినపల్లి సమీపంలోని ఏ.ఎస్.ఆర్ గార్డెన్‌లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు.పాఠశాలలోని ఆనాటి తీపి జ్ఞాపకాలను,అల్లరి తనాన్ని గుర్తుచేసుకొని అనందం వ్యక్తం చేసుకున్నారు.తమ పాటశాల జీవితంలోని అనుభవాలను పంచుకున్నారు.అలాగే గతంలో ఈ విద్యార్థులు అందరూ కలిసి ఆపదలో ఉన్న తమ స్నేహితులకు ఆర్థిక సహాయం చేసినట్లే భవిష్యత్ లో కూడా సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటామని అందరు అంగీకరించారు.చివరగా బతుకమ్మలతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో 45 మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో ఎం.కృష్ణయ్య,అజీజ్, షాబుద్దీన్, అంజలి,సంధ్య,మంజుల,డి. అశోక్,కే.శ్రీధర్, ఎస్.చంద్రయ్య,కే.రాజేందర్ రెడ్డి,ఎం.శ్రీని వాస్ గౌడ్,టి.మల్లేష్ గౌడ్,టి.శ్రీనివాస్ గౌడ్,విజయ్ కుమార్,ఎన్. లక్ష్మి,ఎం.పద్మ, చంద్రమౌళి, మణిపాల్ రెడ్డి,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్షాబావ పరిస్థితులతోనే ఇలా ఉంది

అధైర్య పడొద్దు రైతుకు ధైర్యం చెప్పిన అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా కార్యదర్శి బుడిగె జంగం వెంకటేష్





**తాండూరు జులై 19 ప్రజా జ్యోతి :-** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వర్షాభావ పరిస్థితులతోనే రైతులు వేసిన పంటలు మొలుకల దశలోనే ఎండు ముఖం పట్టాయని అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్ రైతులకు గుర్తు చేశారు. ఆదివారం రోజు మండల శివారులోని రైతు నర్సప్ప పొలాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతును భుజం తట్టి మాట్లాడుతూ ఏ మాత్రం అధైర్య పడొద్దని ఇది కేవలం ఒక విపత్కర కాలం మాత్రమేనని గుర్తు చేశారు. ఈ ఖరీఫ్ నుండి వర్షాలు తక్కువ మోతదులో కురుస్తాయని ముందుగానే వ్యవసాయ శాఖ హెచ్చరికలు చేసిందని గుర్తు చేశారు.వ్యవసాయంపై ఆధారపడిన రైతులు పంటలు పండించాలనే ఒక్క కళ అందరికీ ఉన్నప్పటికీ ఈ ఏడాదిలో వచ్చిన అనుకోని పరిస్థితులతో మాత్రమే ఇలా జరుగుతుందన్నారు. వర్షాలు పుష్కలంగా కురిస్తే రైతులకు ఇలాంటి బాధలు ఉండేవి కాదని భరోసా కల్పించారు . వాతావరణ శాఖ హెచ్చరికలు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించడంతో రైతులు ఏమాత్రం నష్టపోరనేది గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భూమిని నమ్ముకున్న రైతులు పెట్టుబడి పెట్టాము కదా అంటూ ఏ మాత్రం అధైర్య పడకుండా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు

# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం శిక్షణ తరగతులు

హాజరైన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్




**కొడంగల్ జులై 19 ప్రజా జ్యోతి న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం శిక్షణ తరగతులు శనివారం యాదగిరిగుట్ట పట్టణంలో ప్రారంభమయ్యాయని ఈ శిక్షణ తరగతులకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ శిక్షణ తరగతులు రైతు సంఘం నాయకులకు, కార్యకర్తలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. వర్షాలు లేక రైతులు తీవ్ర నష్టాల్లో కురుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణాలను పూర్తిగా రద్దు చేయాలని అన్నారు. వర్షాలు లేక పంటలు పండే పరిస్థితులు లేనందున రైతులకు వడ్డీ లేని రుణాలు కలిపించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆమనగల్ పట్టణంలో నిర్మిస్తున్న ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే





**తలకొండపల్లి,ఆమనగల్ జూలై 17 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లాలోని ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రూ.17.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 50 పడకల ఆధునిక ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణ పనులను ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆస్పత్రి భవన నిర్మాణ పురోగతి, వివిధ విభాగాల ఏర్పాట్లు,నాణ్యత ప్రమాణాలు మరియు పనుల వేగంపై అధికారులు,కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రి నిర్మాణం ప్రజల ఆరోగ్య అవసరాలకు అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు.నిర్మాణ పనులను నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా వేగవంతంగా పూర్తి చేసి,నిర్ణీత గడువులో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఈ ఆస్పత్రి పూర్తయిన అనంతరం ఆమనగల్లు పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఆధునిక వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్,ఏఎంసి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీ అనిత విజయ్,నాయకులు వస్పుపుల జంగయ్య,మెకానిక్ బాబా,సంబంధిత అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ఎఫెక్ట్... పెరిగిన కరెంట్ బిల్లు....

## గృహజ్యోతినుంచి 4 లక్షల మంది ఔట్

**హైదరాబాద్ :** తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేద కుటుంబాలకు గృహ్యజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోంది. దీంతో చాలా మంది జీరో కరెంటు బిల్లు వస్తోంది. అయితే వేసవిలో కొందరు కూలర్లు, ఏసీలు వాడడంతో 200 యూనిట్లు దాటి బిల్లు చెల్లిస్తున్నారు. వర్షాకాలం రాగానే మళ్లీ జీరో బిల్లుతో లబ్ధి పొందుతున్నారు. అయితే ఈ సారి ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురవడం లేదు. దీంతో రైతులు ఇప్పటికే ఇబ్బంది పడుతున్నారు. తాజాగా దీని ప్రభావం గృహజ్యోతి లబ్ధిదారులపైనా పడింది. వాతావరణ వ్యత్యాసాలతో గృహజ్యోతి లబ్ధిదారులు సవాళ్లను ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో కూడా అసాధారణ ఎండలు, ఉక్కపోత కారణంగా గృహ విద్యుత్ వినియోగం పెరగడంతో అనేక మంది లబ్ధిదారులు అర్హత కోల్పోతున్నారు.ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్‌పీడీసీఎల్)పరిధిలోనే సుమారు నాలుగు లక్షల మంది లబ్ధిదారులు పథకంతో లబ్ధి పొందలేకపోయారు. మొత్తం 26.54 లక్షల మంది నమోదైన వారిలో కేవలం 22.59 లక్షల మందికి మాత్రమే జీరో బిల్లు వచ్చింది. ఇతర విద్యుత్ సర్కిళ్లలో కూడా అనర్హుల సంఖ్య భారీగా ఉందని సమాచారం.సాధారణంగా వర్షాకాలంలో ఉష్ణోగ్రతలు తగ్గి, విద్యుత్ వినియోగం తగ్గుతుందని అంచనా.

# చాకలిగూడ బస్సు సర్వీసు పునరుద్ధరణకు పట్నం మహేందర్ రెడ్డి ఆదేశం

ప్రజల వినతికి స్పందించిన ప్రభుత్వ చీఫ్ విప్.. త్వరలో సర్వే చేసి బస్సు నడిపిస్తామని డిపో మేనేజర్ హామీ





**మొయినాబాద్, జూలై 19 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలంలోని చాకలిగూడ గ్రామానికి గతంలో నడిచిన బస్సు సర్వీసును తిరిగి పునరుద్ధరించాలని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం గ్రామ సర్పంచ్ యాదయ్య, ఉపసర్పంచ్ కేతిరెడ్డిపల్లి అనితారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి వెంటనే మెహదీపట్నం డిపో మేనేజర్ నాయక్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. తాను రవాణా శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మెహదీపట్నం నుంచి చాకలిగూడ వరకు 288ఎస్ బస్సు సర్వీసును ప్రారంభించామని, కరోనా మహమ్మారి సమయంలో ఆ సర్వీసును నిలిపివేశారని గుర్తు చేశారు. చాకలిగూడ, కేతిరెడ్డిపల్లి తదితర గ్రామాల ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు, వ్యాపారులు రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున బస్సు సర్వీసును వెంటనే పునరుద్ధరించాలని ఆయన అధికారులను కోరారు. దీనిపై స్పందించిన డిపో మేనేజర్ నాయక్, సంబంధిత అధికారులతో త్వరలోనే గ్రామాల్లో సర్వే నిర్వహించి ప్రయాణికుల అవసరాలను పరిశీలించి బస్సు సర్వీసు పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ ప్రతినిధులు మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సునీతా రెడ్డిని కూడా కలిసి సమస్యను వివరించి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ప్రవీణ్ కుమార్, మహేందర్‌తో పాటు గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు,

# అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోటే శ్రీశైలం

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**యాచారం, జూలై 19 (ప్రజాజ్యోతి):** అనారోగ్య సమస్యలతో ఉంటూ వైద్య ఖర్చులకోసం ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసానిస్తూ ఆపద సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోటే శ్రీశైలం అన్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో మాల్ గ్రామానికి చెందిన మందడి జంగారెడ్డికి రూ. 60 వేలు, యెస్కుల్ల రాములయ్యకు రూ. 38 వేలు, తాడిపర్తికి చెందిన మొహమ్మద్ రజాక్ కు రూ. 28 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. మంజూరైన చెక్కులను మాల్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతమోని శ్రీకాంత్ గౌడ్, తాడిపర్తి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నీలం రాము ఇతరులతో కలిసి శ్రీశైలం లబ్ధిదారులకు అందజేశారు. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మేలు జరుగుతుందని శ్రీశైలమన్నారు. అర్హులంతా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీబ దూస రమేష్, కవిత శేఖర్, పద్మా జాంగిర్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

పడకల్ సర్పంచ్ డోకూరు సునీత ప్రభాకర్ రెడ్డి



**తలకొండపల్లి,జూలై 19 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది కురుపయ్య భార్య తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు.ఆమెకు రెండు కిడ్నీలు పూర్తిగా దెబ్బతినడంతో ప్రస్తుతం హైదరాబాద్లోని గాంధీ ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న పడకల్ గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి వెంటనే గాంధీ ఆసుపత్రికి వెళ్లి ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.వారికి తక్షణ సహాయంగా రూ.10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మొహమ్మద్ వాజిద్,బూరిగల్ల రమేష్,జెనిగే నర్సింహా,మొహమ్మద్ గౌస్,రామస్వామి, అంజయ్య,మొహమ్మద్ బషీర్,బూరిగల్ల నర్సింహా ,రామలింగం, నర్సింహా మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వెంకటాపూర్ గ్రామంలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం



**తలకొండపల్లి,జూలై 19 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఏర్పడిన మంచినీటి సమస్య నేపథ్యంలో రాయికంటి శేఖర్ రెడ్డి ఇంటి వద్ద గల బోరుబావిలో పాత మోటర్ తరచూ రిపేర్ అవుతుండడంతో కొత్త మోటర్ ను ఏర్పాటు చేసి ఆదివారం సర్పంచ్ పుష్పమ్మ అంజన్ రెడ్డి ప్రారంభించారు.ప్రతి ఇంటికి ఎలాంటి అంతరాయం లేకుండా త్రాగునీరు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధే మా ప్రధాన లక్ష్యమని,త్రాగునీరు,రోడ్లు,పారిశుధ్యం వంటి ప్రాథమిక వసతుల్లో ఎలాంటి లోపాలు రాకుండా చూస్తామని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోప్పరి చంద్రశేఖర్,వార్డు సభ్యులు మొగిలి శెట్టి మహేష్,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**తలకొండపల్లి,జూలై 19 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల సొంతింటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవంచ నర్సింహారెడ్డి అన్నారు.కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఇల్లు లేని ప్రతి పేదోడి సొంత ఇంటి కలను నెరవేరుస్తూ కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని వారు పేర్కొన్నారు.ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఆదివారం పోతుగంటి రాములమ్మ ఇంటి స్లాబ్ కు పూజ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ...తొమ్మిదినర సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం లో డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని ప్రజలను మోసం చేశారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు లేని ప్రతి పేదవారికి సొంతింటి కలలను నెరవేరుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అవాంఛ నరసింహ రాజు రెడ్డి,గ్రామ కార్యదర్శి సత్యం,మీసేవ మల్లేష్,పోతుగంటి గణేష్,పోసారం గిరేందర్ రెడ్డి,పురుషోత్తం,పోతుగంటి జంగయ్య,పోతుగంటి సురేష్,పోతుగంటి మహేష్,పోతుగంటి రమేష్,పెరుమాండ్ల శ్రీను,పోతుగంటి ఉపేందర్,పోతుగంటి బాలకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ పి ఎస్ లో స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడి పై కేసు నమోదు

**ఉప్పల్ జులై 19 ( ప్రజా జ్యోతి ) :**ఉప్పల్‌లోని సెయింట్ మటిల్డాస్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ జాన్సన్ జాన్ మాథ్యూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, తనను టి వి ఎన్ ఎస్ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడిగా పరిచయం చేసుకున్న నరేందర్ ఎం అనే వ్యక్తిపై కేసు నమోదు చేయబడింది. ఫిర్యాదు మేరకు , సదరు వ్యక్తి అనుమతి లేకుండా పాఠశాల ప్రాంగణంలోకి ప్రవేశించి పాఠశాల యాజమాన్యాన్ని డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో పాటు, నిరాకరించడంతో బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపించబడింది. అనంతరం పాఠశాలపై మండల విద్యాధికారికి ఫిర్యాదు చేసి, అదే ఫిర్యాదును వాట్సాప్ స్టేటస్ విద్యార్థుల తల్లిదండ్రులకు పంపించి పాఠశాల ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ప్రచారం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొనబడింది. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.

# రైతులకు న్యాయం చేయకుండా భూములు తీసుకోవడం సరికాదు

రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు బిజెపి పోరాటం ఆగదు

బిజెపి ఎంపీలు ఈటల రాజేందర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి

బహదూర్ గూడలో రైతులను పరామర్శించి భరోసా కల్పించిన బిజెపి ఎంపీలు ఈటల రాజేందర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి





**రాజేంద్రనగర్, జూలై 19 (ప్రజా జ్యోతి)** రైతులకు న్యాయం చేయకుండా భూములు తీసుకోవడం సరికాదని బిజెపి ఎంపీలు ఈటల రాజేందర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్ గూడలో బుల్లెట్ ట్రైన్ హబ్ కొరకు గ్రామంలోని 650 ఎకరాల సేకరణలో భాగంగా రైతులు వ్యతిరేకిస్తున్న తరుణంలో రైతులకు మద్దతుగా ఆదివారం బిజెపి ఎంపీలు బిజెపి ఎంపీలు ఈటల రాజేందర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డిలు వారికి సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బహదూర్ గూడ గ్రామంలో ఎఎవందలాది మంది రైతుల జీవనాధారమైన 650 ఎకరాల భూమిని బలవంతంగా తీసుకోవడం ఎంతో దుర్మార్గమని విమర్శించారు. రైతులకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు అదే భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవాలని చూడడం సరికాదని ఆరోపించారు. రైతులకు జీవనాధారమైన భూములు లాక్కోవడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఆయన ప్రతి ఎన్నికల సమయంలోనూ రైతులకు కలబొల్లి హామీలు ఇచ్చి మోసం చేశారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమైన బీజేపీ నేతలు వారి అభిప్రాయాలు, సూచనలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు తగిన న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, ప్రభుత్వం వెనక్కి తగ్గేంత వరకు పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని తెలిపారు. గ్రామస్తులకు ఎలాంటి నష్టం జరగకుండా అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com